Regd. No. M 3289 విడిపత్రిక అణా Regd No. N. 45

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ **107105** ఏప్రిల్ ౨౬ వ తేది ౧౯౩౭ సోమవారము అర్థ సం॥ చందా ౩

సంపుటము ౧౧ | తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. | సంచిక ౬౪

శా. శ ౧౮౫౯ — శ్రీ ఈశ్వర సం॥ చైత్ర బ॥ ౧ సోమవారము — ౨ ౨ వ ఖుర్దాదు ౧౩౪౬ ఫ.

దొంగసన్యాసులూ సమాజధ్వంసకులు

హిందువులకు మూఢవిశ్వాసములు మెండైపోయినవి, న్యాయమైనసంస్థలకు ద్రవ్యమడిగిన ఒక పైసాయుచ్చుటకు తిన్నకొనిచత్తురు— కాని మోసగించువారికి యిల్లు దోచిపెట్టుదురు— ఇట్టిమూఢత తగ్గుటకు మారుగా దినదినము ప్రబలముచున్నది—హిందువులలో ముఖ్యముగా బ్రాహ్మణేతరులలో మూఢ విశ్వాసములు మెండైపోయినవి—సన్యాసి వేషమో లేక పకీరువేషమో వేసుకొన్నవారిని పూజింతురు కాకినాడకు ఆకిరు పల్లె (కొందరనేకలో) పోను. కొందరు—హిందూదేవతలు పంచాన వచ్చునట్లు వేషధారణగుటచేత యిప్పుడు "శ్రీరకు" స్త్రీలు మొక్కుకొనుచున్నారు—బ్రాహ్మణుల కొలుపు అమంత్రక మొనరింతురు "శ్రీలమా" అచే ప్రాత మొదటి భక్తిచే తమపిల్లలపై ఎంగిలి తుంపురు అతో కూడిన భూత్కారములతో మంత్రించుకొందురు—ప్రతిదినవారికొన్ని చర్యలవారే పునఃఅట్టి గోర్కెలతో పూజలు సేయుదురు—ఆరోగ్యము సులభముగా చేయుచున్నారు—ఇదోకపద్ధతి—

ఇక రెండవపద్ధతి సన్యాసుల సేవలు—ఈ విధి క్రైజాతినిగురించియే యుండు ప్రధానముగా ద్రావిడమున్నను—పూర్వ మెప్పుడో సన్యాసాశ్రమము ఏర్పడియుండెను—సర్వసంగ పరిత్యాగులు సన్యాసులుగానుండి లోకోపకారము చేసిరి—శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవంటి వారు శ్రీవిద్యారణ్య మహర్షులవంటి వారు లోకము లో అరుదుగాకనబడుదురు—అట్టివారే నిజమగుసన్యాసులు— కాని అందరును సన్యాసులేనా? శ్రీవిద్యారణ్య భగవత్పాదాచార్యులేనా? భోం భోం రాం రాం అని పిచ్చి కూతలు కూయుచు రెండుబారల జడలను పెంచినవారు గాకట్టి ఖరీదు లేనిబూడిదను దట్టముగా ఒంటి నిండపూసి వంకరటింకర కర్రను చంకబెట్టి నానావికారాకారులై యుంటేసరిపోదు వైరాగి యేడీ? భోజరాజేడీ? పోతరాజేడీ?

కాని యీకాలములో నిజమైన సన్యాసులు గోటుకేరు—గౌరవము లేదు—శ్రీమద్దయానంద సరస్వతీ భగవత్పాదులను ఎందరో హిందువులు ఎదిరించిరి—హింసించిరి—దూషించిరి— తుదకు విషమిచ్చి చంపిరి—శ్రీమచ్ఛ్రద్ధానంద స్వాములను ఒకముసల్మాను పొడిచిచంపెను—కాని దొంగ సన్యాసులను ఎందుచూచినను గౌరవించి పూజించి పంచభక్ష్య పరమాన్నములతో మేపుచుందురు—అందుకు కృతజ్ఞతాసూచకముగా కొన్నిచోట్ల దొంగసన్యాసులు గృహస్థుల భార్యలను వెరిచి పారు—వారిసొమ్ములను దొంగిలించిపోదురు— నానావిధ మోసకృత్యములను చేసి నారు—ఈ మూఢవిశ్వాసములను వినుచు చేయుచున్నాము—కాని హిందూసంఘము మాత్రము బుద్ధి తెచ్చుకొనుట లేదు—

సుమారు ఇరువది సంవత్సరముల క్రిందట వీరేశలింగము పంతులుగారు రాసిన ఒకనవలలో [అది రాజశేఖర నవలయనుకొందును] ఇట్టిసన్యాసులు చేయు మోస కృత్యములను బాగుగాచిత్రించియుండిరి— అందేమాత్రము అతిశయోక్తి లేదు—నేటికిని అట్టిచర్యలనుమనము నలుదిక్కుల వినుచున్నాము— ప్రతి దినము హిందూస్థానిపత్రికలలో ఇట్టిదొంగ "సాధుల" చర్యలనుగురించి వినుచున్నాము—

కొందరు "సాధులు" ఎల్లలదొంగిలించుకొనిపోవుచున్నారు—కొందరు పసుపవేదివిద్య చూపింతుమనియు వెండిని రాగిని బంగారము చేయుదుమనియు బంగారమును ఒకటికిరెండంతలు చేయుదుమనియు గారడీచేసి జనులసొమ్ములను దొంగిలించుకొనిపోవుచున్నారు—

కొందరు పిల్లలు కాని గొడ్రాండ్రకు పిల్లలనిత్తుమనుచున్నారు—కర్నూలుజిల్లాలో యిటీవలనే యొకసాధు విట్టమాహాత్మ్యమును ప్రకటించెను—అనేకమంది స్త్రీలు రాత్రిపూట వచ్చి తీని పోవుచుండిరి—ఒక స్త్రీతో అసాధువ్యక్తి ఏకాంతముగనుండగా భర్త వచ్చిచూచి కత్తితో పొడిచి చంపెను అన్యవహారము కొరకరపోయి భర్తకుగాని ఆజైలుశిక్ష కొరకైను— అదే కర్నూలు జిల్లాలో మూడెండ్లక్రిందట నొకసాధు నొక మంగలికి ధంగ్రిత చాడుమత్తు జపడిపోగా వాని బీజములను సమూలముగా కోసికొని పోయెను—ఆమంగలికేచి చూయికొనుటకు ఆ కోసినపలము బాగాపు నిపోయినది—రక్తము దుక్కలేదు డాక్టరుచూచి "మేముకూడ ఇంత నీటుగా ఆపరేషను చేయలేము" అని సెలవిచ్చినారు—

హైద్రాబాదు నగరములో కొన్నియేండ్ల క్రిందట నొకడొక స్త్రీ పట్టిన భూతమును వదలింతునని చెప్పి ఆమెతో బలవద్గమనము చేసెను ఇటీవలనే యొకసాధువు బంగారుచేయుదునని మనరాష్ట్రములో నొకరిని దోచుకొని పోయినవార్త అన్నిపత్రికలలో ప్రకటింపబడెను ఇట్టివన్నియును చూపించవచ్చును

కొందరు సాధువులు తమకనుకూలమగు మనిషి నెంచినవెంటనే వానిని దబాయించుచు అనిసమీపించి వానిచేతులతో తనపట్టి చేతులను పెంచి ఏదోద్రవము విడుతురు దానితో అనుచితిక భక్తికుదురుకొనును ఇంక యేమిచేయుచున్న చేయుస్థితిలో వాడుండును ఏవోకొన్ని బూటకపువేర్లు యిచ్చి త్రిలోకజయము కలిగించునని నమ్మించి ద్రవ్యము లాగుకొనిపోవుదు

కావున ఇకనైనను హిందువులు ఇట్టిసాధులను చూచినవెంటనే వారికొరకు మీయుక తమ యుండునుండితేమిచేయుట శ్రేయస్కరము నిత్యము ప్రత్యక్షముగా యము అట్టిసన్యాసులవిషయములో నిగరానియుంచుటకై పోలీసువారికిని సర్వేంద్రములను అధికారుల నిత్యురవిదియు ప్రజలు కోరుట మంచిది

న్యాయవాద పరీక్ష ఫలితములు

ఈదిగువవారు న్యాయవాద పరీక్షలో మొదటి రెండవ తరగతిలో ఉత్తీర్ణులైరి —

మొదటి తరగతి

రిజిష్టరు నెంబరు	పేరు	మొదటి గ్రూప్	రెండవ గ్రూప్
౨	క్రిష్ణమాచార్యులు సీతారాంబాగ్	జయము	
౫	అబ్దులువాహిదు సిద్దీఖి నిర్మల		అపజయము
౭	రామానుజాచారి రాయచూరు		జయము
౨౦	మహమ్మదలి యాఖూబుఅలి మాల్ ఖేదు		,,
౨౫	మాణిక్యరావు గోగి	,,	అపజయము
౨౭	సయ్యదు ఫకీరుమహమ్మదు యాదగిరి	అపజయము	జయము
౩౩	మహమ్మదు రహీముల్లా రాయచూరు	జయము	అపజయము
౩౭	గులాబ్ చంద్ బద్దేవు లాతూరు	అపజయము	జయము
౩౯	వి–లక్ష్మణరావు పోస్గల్		,,
౪౨	రంగారెడ్డి—పట్కల్	,	,,
౪౪	కేశవరావు—లింగారెడ్డి		,
౪౬	ఎ. లక్ష్మీకాంతరావు వెంకటాద్రిపాలెం—	జయము	జయము
౪౭	ఏ లక్ష్మీనృసింహారెడ్డి	,,	,,
౪౯	ఎ. హనుమంతరావు మహబూబునగరము—	అపజయము	జయము
౫౨	ఎం వీరన్న—కొల్లాపూరు	,	,,
౫౪	మహమ్మదుఅబ్దుల్ మజీదు—వి జాంపాహిరోడ్డు—హైద్రాబాదు	జయము	,,
౫౫	జి రామారెడ్డి—తేరుపోలు		జయము
౬౦	కిషన్ రావు—ఉస్మాన్ సాగరు	అపజయము	,,
౬౫	సయ్యదు మహమదు అలీ కాజ్మి బైరాగి యాఖూతుపురం	జయము	,,
౬౭	నీలకంఠరావు—బేగంబజారు		అపజయము

రెండవ తరగతి

౩	తిరుమలరావు	హింగోలి	జయ	
౯	రాజారాం	బేలా	అప	జయ
౧౭	నరహరి రావు	పర్భాని	జయ	అప

గమనింపు —రిజిష్టరునంబరు (౯) వి విశ్వనాథం పిళ్లె నర్సయ్య తూపుబజారు హైద్రాబాదు మొదటితరగతిలో గాని, రెండవతరగతిలోని జయము పొందలేదు కాని మాధ్యమిక న్యాయవాద పరీక్షచట్టము ౬ వ దఫానుసరించి మూడవతరగతిలో జయముపొందినట్లు ఎంచబడినది

మూడవ తరగతి

౭ భీమారావు, కోటకొండ్వార్, హైద్రాబాదు, ౯ సయ్యదు జియావుద్దీన్ అహమదు ముస్తఫానగరు, హైద్రాబాదు, ౧౦ నారాయణరావు, అల్వాల్, ఔరంగాబాదు జిల్లా, ౧౫ బల్వంతరావు, నిజామాబాదు బీదరుజిల్లా, ౧౭ శ్రీధరరావు, కల్మనూరి, ౧౯ మకోల్వారావు, సిరిసిల్ల, ౩౪ చక్కా కొండయ్య గర్మిల్లపేట, వరంగల్లు, ౩౬ ఖాజా సయ్యదుమహమ్మదు ముల్లాఖాన్ హాష్మి ప్రేంజా, ౫౧ వి వెంకటరంగారావు, సూర్యాపేట, ౫౨, మాధవరెడ్డి, హుస్నాబాదు ఆహామదాపూరు తాలూకా, ౬౭ కే-లక్ష్మీనృసింహారావు, మత్తంపేట జగత్యాల తాలూకా.

Verus established a Local Board for H. E. H. Nizam's State See page 10

బాలవితంతువులు— సంస్కారావశ్యకత

శ్రీయుత పింగళి వేంకట రామారెడ్డి దేశముఖు గారు

హిందూదేశములో ముఖ్యముగా బాలవితంతు పునర్వివాహములు ప్రబలుచున్నందున వితంతు పునర్వివాహ విషయము సర్వజనగోచర మే—బ్రిటిషు రాజ్యములో వితంతూ ద్వ్యాహము లు సక్రమములనియు సిద్ధాంతపరచుటకై ఒక ప్రత్యేక చట్టము కావింపబడి చాలా కాలమునుం డి ఆచరణలో నున్నది—ఆయినను మన హైదరా బాదు రాష్ట్రములో యిట్టి చట్టము యిదివరకులే నందున యిక్కట విధవావివాహములు చేయు టకు ప్రజలు [illegible] వారు_ఇట్టి లోప ము నుగుర్తించి దొరతనము వారు వితంతూద్వా హములు సక్రమములనియు చేయుటకు కొం తకాలముక్రిందట ఒక చట్టమును మంజూరు చే సియున్నారు—అప్పటినుండి ప్రజలు వితంతూద్వా హములు చేయుటకు పూనుకున్నారు—గోలకొం డపత్రికా [illegible] చట్టము ఆనుసారముగ జర్గిరవలసివచ్చె ఆయిన వివాహముల వివరము తెలుసునుకావున వాటిని యిచట వివరించుట చర్విత చర్వణమని లంఘించుచున్నాను—ఇటీవ ల శ్రీ పింగళి [illegible] వారిచ్చే చేవలన జరిగినరెండు బాలవితంతూద్వాహము లనిగూర్చి కొంత వ్రాయుచున్నాను—

[illegible] నవాబ్ జనంబల్లి వారిసిం హారెడ్డిగారు [illegible] వయసు ౧౧ సంవత్సరములు ఒక సంవత్సరము క్రిందట నేవిధ వియోగమును పాండు—[illegible] తండ్రి [illegible] శ్వర ఫాల్గుణ మాసములో [illegible] వివాహము కావింపబడినది [illegible] [illegible] [illegible] వివాహము జరిగినది—

ఈరెండు వివాహములను విద్యాసంఘముతే [illegible] [illegible] [illegible] ప్రోత్సాహము [illegible] [illegible] [illegible] వేరుసుకు [illegible] మరియు పలుకుబడిగలవార లు సంఘసంస్కరణమునకు పూనుకొని పనిచే సినయెడల దేశము కొంతకాలములోనే సం స్కారరీతి చాలావాలా బాగు పడగలదని నమ్ముచున్నాను—

మోసపోకుడు

T కస్తూరికి సరిపోల్చుచు, నకలు మందులు చేయుట ప్రారంభించినారు. కా వున కస్తూరికొనునపుడు T మార్కుగ ల డబ్బీని పరిక్షించుడు. లేదేని మోసము జరుగును. కస్తూరి అమ్మువారందరినీ T మార్కుసీసాలగుంతలకు కోరుకును.

మేనేజర్ 'టి' కస్తూరిహౌస్ హుస్సేన్ శాహ్ బిల్డింగ్, సిద్దంబరు బజారు, హైదరాబాదు దక్కన్.

మళ్లీ 'ప్రబుద్ధాంధ్ర'

ప్రబుద్ధాంధ్ర పత్రికను మళ్లీ ప్రకటించబో తున్నాను. మొదటి సంచిక మేయి నెలలో వస్తుంది

నా ఆరోగ్యం చెడిపోవడంవల్ల ప్రబుద్ధాం ధ్రను నిలుపుచేసి సరిగా౧౧ మాసాలు అయినది ఈ౧౧ మాసాలలోనూ పత్రికా ప్రకటన సా౦ బంధించాలని మళ్లీమళ్లీ అందుమూడు మాట్లు ఉబలాటపడ్డాను గాని సాగిందికాదు,

నా వ్యాధి పూర్తిగా కుదిరింది పూర్వపుబలస త్వాను మళ్లీ క్రమక్రమంగా కలుగుతున్నవి. అయితే, యీమాటు నేను, చందాలకోసం సంచారం చెయ్యదలచుకోలేదు! సంతత సం చారంవల్లనే యిదివరలో నా ఆరోగ్యంచెడినది దానివల్ల ఖర్చులున్నూ ఎక్కువ అయినవి, రచన ఒకూడా కావలసినన్ని చెయ్యలేకపోతూవచ్చా ను. అందుచేత యీమాటు నేను ఇంట్లోకూచునే పత్రికనడుపుతాను

ప్రబుద్ధాంధ్ర ఉద్దేశాలు దేశీయులకు బాగా తెలుసు నారచనలూ నావ్యాఖ్యానాలూ ప్రీతి తో చదివేవారు కొందరున్నారు వారిలో నా లుగోవంతు అయినా యీ సమయంలో చం దాలుపంపితే ప్రబుద్ధాంధ్ర నిరాటంకంగా నడుస్తుంది. గత ౧౧ మాసాలలోనూ తమచం దా మనియార్డరుగా పంపినవారి సంఖ్యను? [illegible] మనియార్డరు వస్తాయని—అడగా ఏమీలుపం[illegible]తే పుచ్చుకుంటారని నాకు బాగా ధైర్యంవున్నది—

అయితే, చందా యిదివరలో ౨ రూపాయి ఇప్పుడు రూపాయితో పనిజరుగదు. కాగితా లు ధరలు బాగా పెరిగిపోయినవి. ఇంకొ పెరుగు తాయి కానియిలాగే నావుండవు—ఒక్కొక్క నెలలో ముందే ౩ రూపాయి పడకపోతే, అసలుదొ రకడమే కష్టం కావచ్చు అందుచేత యికముందు సంవత్సర చందా రెండు రూపాయలు ఏర్పరిచా ను. నారచనలుకోరే రసికులు చందా పెంచినం దుకు ఆగ్రహపడరనే నమ్ముతున్నాను. వారి లో చాలామంది చందారూపాయ కొలువడంవల్ల నే నేను చాలా అవస్థలు అనుభవించి వుండడం యెరుగుదురు. వారిలో యిదివరకే చాలా మంది చందా పెంచవలసిందని సలహాయిచ్చివున్నారు గతి మేయిలో పత్రికను నిలుపుచేసేటప్పుడు "చందాయెంతయినా సై చంది కాని పత్రిక మాత్రం నిలుపవద్దని వ్రాసినవారు కూడా చాలామంది వున్నారు,

ఇదివరకే చందా యిచ్చివున్నవారి కందరికీ యీ రేటున లెక్కకట్టి నాలికాకీ తీర్చేస్తాను. ఎవరిసొమ్మూ అట్టేపెట్టికోను. ఆచందా ముగి సిన వారికేనే మళ్లీచందా అడుగుతాను,

ఇప్పుడుమన రాజకీయాలలో అతిమాత్రమై న క్లిష్టతయేర్పడివున్నది. సాంఘికాలున్నూ గ జిబిజిగానే వున్నవి. నవ్యాంధ్ర వాఙ్మయ ప్రపం చంలోకూడా అసంతృప్తి జటిలంగానే వున్నది. ఇటీవల హిందీప్రచారం కొంచెం విరుసుకొన ట్లు కనపడుతూవున్నది. టాకీలగొడవలు మరి అధ్వాన్నం ఆయిపోతున్నవి. ఆంధ్ర నాట్యరంగం అంతరంతకు దిగజారిపోతూవుంది. ఉక్కుమా లిన గ్రామోఫోన్ ప్లేట్లు చెలరేగి కవితా గానా లను ధ్వంసం చేసేస్తున్నవి

అన్నిటికీ ముఖ్యం ఆంధ్రత్వం సుస్సుకుక్క యిపోతూవున్నది ఆంధ్రులు లేదేదరు, అనవస రంగా ఆంధ్ర భేదర్ల సాదాలపట్టి [illegible] ఆంధ్రభేదర్లను [illegible] యీ ఘోరమైన అపకారం చేస్తున్నారు. అనుభ వానికి రావలసిన సమయంలో మనఆంధ్రుల త్యాగమూ, శక్తీ, ప్రతిభా ధైర్యసాహసాలూ, ఉత్సాహమూ ఆంధ్రభేదర్ల పదవులకూ భోగాల కూ వాడిగా వినియోగించబడుతూవున్నవి

అలాంటి పరిస్థితుల్లో ప్రబుద్ధాంధ్రను నిర్ భీతిగా నిర్వహించడం నాకు సాధ్యంకాకుండావున్నది.

ఇదివరలో నాకు విరోధాలిచ్చినవారున్నారు. చందా లిచ్చినవారు కొందరోవున్నారు. రచనలూ, చిత్రాలూ, సలహాలూయిచ్చి తోడ్పడ్డవారున్నూ మిత్రులెందరోవున్నారు. వారందరి సహకార సహాయాలూ ఆశించి, ఎదురుచూస్తూ మళ్లీనా శక్తి కి మించిన ప్రబుద్ధాంధ్ర ప్రచారానికి పూను కుంటున్నాను, సాఫల్య వైఫల్యాలను నేనుపరిగ ణించను, నేను చెయ్యవలసినపని నేనుచేస్తాను

ఈవిషయంలో అప్పటికీ, యిప్పటికీ, మరె ప్పటికిన్నీ నేను నిమిత్తమాత్రుణ్ణి అంతటికీ నా ఆంధ్రసోదరీ సోదరులేవున్నారు.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
రాజమండ్రి ౨౨-౪-౩౭

కమ్మకులస్థులగు వరులు కావలెను

1. కృష్ణాజిల్లా మామూలు పల్లం భూమి సారవంతమయినది 400 యకర ములున్నూ, ఇదిగాక సంవత్సరమునకు వెయ్యిరూపాయలు శిస్తువచ్చే వస తులుకలిగిన కమ్మగృహస్థునకు 15 సం వత్సరములు వయసుకలిగిన ఇద్దరు బాలికలు కలరు. వారికి వివాహములు కావలసియున్నవి. ఈ బాలికలు తండ్రి పోషణలో యున్నారు.

2. ఈ బాలికలకు ఒక్కొక్కరికి రు 4000 నాలుగువేల రూపాయల రొక్కమున్నూ రు 8000 ఎనిమిదివేల రూపాయల [illegible] 1-5-10 [illegible] [illegible] [illegible] ఒక్కొ [illegible] [illegible].

3. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] [illegible], కృష్ణా జిల్లా [illegible] అని, వ్రాయవల్ల యును.

తెలంగాణా వార్తలు

భువనగిరివార్తలు

(స్వకీయవిలేఖరి)

ఈలోపల వడగండ్లవానచే ఈభువనగిరి ప్రాంతపు వరిచేనులకు చాల నష్టము గలిగినది చేతికిరాకున్న ధాన్యము పాడైపోవుటచే రైతులకు దుఃఖము చెప్పుటకు వీలుగాకున్నది.

సమారాధన

ఇచ్చటి వంజరివాడలో ౪౧ దినములు రామాశ్వమేధము పురాణముగా చెప్పించిరి. సమాప్తినాడు సమారాధనకై దాదాపుమూడువందలరూపాయలకుపైన సే వసూలుఅయ్యెను. సమారాధన మిగుల వైభవముగా జరిగెను. భువనగిరిలోని ౯ భజనమండలీలవారును మిక్కిలి యుత్సాహముతో భజనలు గావించిరి. బీదలసమారాధనలో ఒక్కఘామములోనే ౪ పాల బియ్యపు అన్నము వడిసిపోయెను. దీనితో నిచ్చటిదరిద్రుల సంఖ్య తేటపడుచున్నది. ఈసమారాధన వ్యవస్థాకార్యమునందు శ్రీయుత కేదారి లక్ష్మయ్య, అందనర్సయ్య, కర్నెవరోల్ఫేజీగార్లు మిగుల శ్రద్ధవహించిరి

రేణుకాభజనమండలి పునరుద్ధరణము

వంజరివాడలో రేణుకాభజనమండలి చాల కాలమునుండియుండెను, కాని పెద్దమనుష్యుల శ్రద్ధలేక కునికిపాటుపడుచుండెను. కొన్నాళ్ళు రామాయణ కాలక్షేపము చేతనో సమారాధన మహిమచేతనో యిచ్చటివంజరి పెద్దమనుష్యులలో నూతనోత్సాహమేర్పడి ఈశ్వర నామ సం॥ చైత్ర శు॥ ౧ సోమవారము రాత్రి శ్రీరేణుకా పరమేశ్వరీ భజనమండలి పునరుద్ధరణము జరిగెను. ఇందు కర్నెవరోల్ఫేజీ, పాల్కీకుమెంటోజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగను గాయకిరామయ్య అందనర్సయ్యగార్లు కార్యదర్శి సహాయకార్యదర్శులుగను ఏర్పాటు గావింపబడెను. ప్రతిసోమవారము భజన జరుగును.

ఇచ్చటి వైశ్యసంఘమువారి కన్యకాపరమేశ్వరీ భజనమందిరముగూడ కునికిపాట్లు పడుచున్నది. దీనికెన్నడు పునరుద్ధరణ యదృష్టము గల్గునో తెలియదు. ఇచ్చటివైశ్యసోదరులలో పట్టుదలతక్కువ చిట్లిపోవుటయెక్కువ. ఈమండలి సభ్యులలో కావంకిష్టయ్యా, మంచాల విశ్వనాథంగార్లవంటి ప్రముఖులుగూడనున్నారు. ప్రత్యేక మందిరనిర్మాణపు కాంక్షయుకూడ నున్నది, కాని క్రియమాత్రమింతవరకేమియు కనుపడుటలేదు.

శ్రీవిఠల్విలాస భజనమండలి

ఇది కోమటికలాల బజారులోనున్నది. ఇది ముఖ్యముగా బాయీశాస్త్రి [మంగలి] సోదరులు శ్రద్ధవహించుచున్నారు. నిన్నటి నవత్సరాదిరోజు అన్నిమండలీలవారిని ఆహ్వానించి మిక్కిలి వైభవముతో రాత్రి ౭ గంటలవరకు భజనగావించిరి. మొదట కొంచెము పోలీసువారి ఆటంకము జరిగినను, పిదప శాంతముగనే జరిగిపోయెను.

పంచాంగశ్రవణము

శ్రీయుత కాచం కిష్టయ్యగారియింటిలో పంచాంగశ్రవణము జరిగెను. అందు శ్రీయుత తమ్మెరాఘవపంతులుగారును, ఉత్పలవెంకటరావుగారును పంచాంగ ఫలితమునుగురించియు దేశకాల పరిస్థితులగురించియు వార్తాపత్రికాపఠన సాధనములగురించియు విపులముగా బోధించిరి.

సోమేశ్వరాలయము

ఇచ్చట సమావేశమైనవారందరు రాజారావుగారి ప్రార్థనపై శ్రీసోమేశ్వరాలయమునకు వెళ్లిరి. అచ్చట రాజారావుగారు దైవభక్తిగురించి యుపన్యసించుచు ఈదేవాలయము సర్కారువారు తమపోషణలో నుంచుటకంగీకరించిరనియు అలయమునందున్న సామానులన్నియు వారిసుకొనివెళ్లిరనియు కొద్దికాలములోనే దేవాలయమునకు ప్రతినెల జీతమేర్పాటగుననియు కమేటీద్వారా నడుపవలసియుండుననియు ప్రజలకు తెలియపరచిరి,

లోకల్ ఫండ్ కమిటీ

అదియెన్నడు సమావేశమగునో అందులో నేమిజరుగునో? యెవరికిని తెలియదు. ఆబాదీలో నివరకె యెక్కువచెత్తవేయూరపు కుప్పలుగాన్పించుచుండెను. ఈలోపల సపాయిపనివాండ్లసంఖ్యను తగ్గించిరి ౧ బండి, ౩ దున్నపోతులు కొంతమంది ఊడ్చెటివాండ్లు తీసివేయబడిరని తెలియుచున్నది. ద్రవ్యలోపము చేకావచ్చును. గుడిసెలకుగూడ పన్నుదీసుకొనుచుండ ఇల్లులేనివారి యింటిపన్నులనూడ బకిక వసూలుచేయుచుండ, కిస్తీమాఫీమాటలకు కూడ మాలుతెక్కు వసూలగుచుండ నికద్రవ్యలోపమేల కలిగెనో!

పాండురంగ భజనకీర్తనలు

పాండురంగ భజనకీర్తనలను పాతమును ప్రతిభజనసమాజమునకు నాఖర్చులతో పంపుదుననియు చెప్పి గ్రంధకర్త ౨౦౦ పుస్తకములు, వలయు తపాలఖర్చులు నాకిచ్చియున్నారు గాన కావలసినవారందరు వుచితముగా పొందగలరు పత్రికాముఖమున తెలుపబ్రార్థించుచున్నాడ

గోపు చెన్నక్రిష్టయ్య
ముస్తలపల్లి, పెదవంగర
వరంగల్ పోస్టు

శ్రీరామనవమీ కల్యాణోత్సవములు
(భద్రాచలం)

(స్వకీయవిలేఖరి)

బూర్గంపాడు ౧౯-౪-౩౭-

ఈసంవత్సరము భద్రాచలక్షేత్రమందు శ్రీసీతారామకల్యాణమహోత్సవము అత్యంతవైభవముగ జరుపబడినది. ఇద్దరిని నైజాంప్రభుత్వాధికారులును, అక్కడి బ్రిటిష్ ప్రభుత్వాధికారులును చక్కనిఏర్పాట్లు గావించిరి. ఉత్సవములకు వరంగల్ సుభేదారుగారు, మున్సబ్ తాలూకాదారుగారును వచ్చి చేసిరి. గోమ్మూరుపదందు యాత్రికులసౌకర్యార్థమై పాకలు, పందిళ్లునిర్మింపబడి, ఆరోగ్యాధికారులును, డాక్టర్లనునియమించిరి. మార్గమంతయు పోలీసుయింటెజాంబులచక్కగా చేయబడినవి. ఈయేడు గోదావరికాలి రేవుబదులు యాత్రికులెల్లరు దాటుటకు లాంచీలను ఏర్పాటుచేసి ఆ ఇక్కడి అధికారులు టికెట్టుపద్ధతిని అంకటికినములభముగా దాటించిరి. కాని తిరిగివచ్చునప్పుడు యాత్రికులు దాటుటకు పలు ప్రయాసలు పడవలసివచ్చెను. గతసంవత్సరముకంటె ఈసంవత్సరము విశేషజనము వచ్చినది. ఒగ్గుడిపల ఒకవృద్ధ స్త్రీ చనిపోయినది. కొంతమంది పిల్లలుగూడ మాయమైరి కాని పోలీసువారిఏర్పాట్లవలన తిరిగివారికప్పగింపబడిరి. శ్రీరామనవమినాడు మండుచున్నయెండలో విపరీతముగ కరినకాసాగినందున యాత్రికులు అవస్థలపాలైరి. బాలభాగంయాత్రికులు గృహోన్ముఖులైరి. ఈయేడుకొత్తగూడెమునుండి సర్కారుబస్సులు నందలకొలది ఏర్పాటుకాబడియు, స్పెషల్ రైళ్ళుఏర్పాటుచేసియు, వలిజెంద్రయేర్పరిచి యాత్రికులకుసౌకర్యములొనర్పబడెను. బూర్గంపాడుప్రముఖులు ఈయేడుకూడ సత్రమునుకొనసాగించి అన్నివర్ణములవారికి అన్నదానమొనరించిరి. ఇక్కడి ఖాలాస్తా తహశీల్దారుగారు ఈయేర్పాటులన్నిటినిజరుపించి యాత్రికులకృతజ్ఞతలకు పాత్రులైరి.

శ్రీ ఆంధ్రవాఙ్మయ పోషణసమితి
(బూర్గంపాడు.)

ఈసమితియొక్క ద్వితీయసమావేశము సారస్వతసేవకుల యాహ్వానమునకెంచి వైశాఖమాసములో యెల్లెందులో జరుప నిర్ణయించబడుచున్నది. వెనకనుండి తేదీలు తెల్పబడును. ఈసమితియుద్దేశములను విపులపరచి కార్యవిధానమును నిర్ణయింపబడును. కావున సారస్వతసేవకులు, కవులు భాషాసేవకులెల్లరిందు పాల్గొని ప్రోత్సహింపవలెను గాక-

ఇం- వెంకటరమణమూర్తి
స్థాపకుడు

హరిజనుల అవస్థలు

[విలేఖరి]

నల్లగొండజిల్లాలోని సూర్యాపేట మిర్యాలగూడెం తాలూకాలలో ఖమ్మం రావులపెంట, లక్ష్మీపురంగూడెం, అన్నవరం, నాగులపహాడు మొదలగు గ్రామములలో మహమ్మదుహాజు అలిసాహెబు [ముల్లకులం మతాంతరీకరణ ఇస్లామియా] అను ప్రచారకులు విరివిగా ప్రచారము చేయుచున్నారు- రావులపెంట, లక్ష్మీదేవిగూడెములలో దెబ్బదిమంది హరిజనులు (మాల-మాదిగలు) ఇస్లాంమతస్వీకరణమొనర్చిరి. క్రొత్త గామహమ్మదీయులైనవారికి కొండదనికి వేతనములిచ్చి వెంటనిడుకొని పూరూరతిరిగి ప్రచారము చేయుచున్నారు- తదితరవర్ణుల ప్రచారకారణమునకో, మరేకారణమునకో ఇంకను యెట్టుపట్టుబడుట జరుగలేదు. ఇస్లాంమతప్రచారకులవెనువెంట ఆర్యసమాజికులు- హరిజనసేవాసంఘమువారు- వచ్చితిరిగి హిందూమతములోనికి చేర్చుచున్నారని- ప్రబలముగవదంతి గలిగినది గాని ఆర్యసమాజమువారు, హరిజనసేవాసమితివారు ముఖ్యముగా సమిపవలసినదేమన త్వరలో వచ్చి యందుతో పాటు తమప్రచారము చేసినచో యుత్తమమగు మతమని తోచిన వారుదానిని స్వీకరించెదరు, మాటిమాటికి మతముమార్చుకొనుటవల్ల వారికినీ మతము లేకుండును త్వరలో ప్రచారముసాగించెదరని నమ్ముచున్నాను-

శిలావర్షబాధలు

తలపుమాల్ నిబంధనల

సక్రమమైన విధమున సవరింపవలెను

పాలిపురం: ౧౨-౪-౩౭ ఫ.

ఈ గ్రామము సిరిసిల్లాతాలూకాలో చేరిన ది-ధాతసంవత్సర పాల్గుణబహుళ ౧౩ గురువారం శిలావర్షముకురిసి, వేసవి పైరులను నాశనము చేసి సర్వజనులకు బాధ కలిగించెను- వ్యవసాయదారులు దుఃఖసాగరములో మునిగి అన్నాహారములు మాని, తమదుర్దశకై కడు చింతించి ప్రభుత్వ శాసనాధారముచే తహశీలు ఆఫీసులో తలపుమాల్ అర్జీలు పెట్టుకొనుటచే తహశీలుదారుగారు విచారణ చేయుచుండిరి- ఎకరమునకు ౫ తూముల ధాన్యము పున్న గుంటల క్షమాపణ లేదని రైతులకు ప్రత్యుత్తరమిచ్చినారని విన్నాను- నిజాం ప్రభుత్వ కఠినశాసనములవలన రైతులకు కల్గు కష్టములు యింత అని చెప్పతరముగాదు- తలపుమాల్ నిబంధనలు దిగువ నుదహరించిన ప్రకారము యేర్పరచినచో రైతుజనులకు కడు మేలుగలుగునని నా మనో నిశ్చయము-

పంటకి యింటికి క్షమాపణ-

శే-౨౫	శే౧౦౦	౧౬ అణాలు	పూరా మాఫి
శే౫౦	శే-౨౦౦	౧౨ ,,	సేరుబ
శే౭౫	శే ౩౦౦	౮ ,,	నిస్ఫు
శే౧౦౦	శే౪౦౦	౫—౪	సుల్సు
శే౧౨౫	శే౫౦౦	౪ ,,	రుబ
శే౧౫౦	శే౬౦౦	౨ ,,	సుమున్

పంటకి శే౧౫౦ కన్న యెక్కువకు మాఫీ యివ్వకూడదు. ప్రస్తుతమీ తలపుమాల్ నిబంధన లు సరిగానుండగా అమలులోనికి తెచ్చుటకై ఔదార్యవంతులైన ఆంధ్రజన కేంద్రసంఘము వారు శ్రద్ధవహించవలయును. పై నుదహరింపబడినప్రకారం క్షమాపణచేసినప్పటికిన్ని రైతు ఆశ్రమములు మారనుకానేరవు, కరువుల క్రమనుండి తప్పించుటకై ప్రభుత్వమువారు సహాయము చేయుట అత్యవసరమైనది. రైతులకు ప్రభుత్వాధారముతప్ప వేరేఆధారము లేదనుట నిజము.

నిజామాబాదు ఆర్యసమాజము

ద్వితీయ వార్షికోత్సవము

మహబూబ్‌గంజ్ ధర్మశాల యెదురుగా యున్న శ్రీమాన్ రాజా జావన్నాజీపేట సంస్థాన్ గారి కంపౌండులో— ౧౯౩౭, మే ౨౬-౨౭-౨౮, (౨౧నుండి ౨౩వ తీర్ ౧౩౪౬ ఫ.) బుధ, గురు, శుక్రవారములందు ఈ దిగువ కార్యక్రమానుసారము జరుపబడును. ఆ సందర్భమున ఈ క్రిందిమహాశయులు ఉపన్యసింతురు.

౧. శ్రీ పూజ్యపండిత బుద్ధదేవుజీ మీరుపూరి లాహోర్.

౨. శ్రీ పూజ్యపండిత శివశర్మజీ మహోపదేశక్ అలీఘడ్.

౩. శ్రీ పూజ్యపండిత పూర్ణచంద్రజీ సిద్ధాంతభూషణ ఉపదేశకులు సుల్తాన్‌బజారు హైదరాబాద్-దక్కన్.

౪. శ్రీమతి సుశీలాదేవిగారు బ్రహ్మచారిణి, వైద్యాలంకారిణీ, డేరాడోన్ గురుకులము దక్షిణ సికింద్రాబాదునివాసి, వీరు అలహాబాద్ విశ్వవిద్యాలయములందు పతకముపొందిరి.

౫. శ్రీమాన్ కుంవర్ సుఖలాల్ సింగుగారు భజనోపదేశకులు.

కార్యక్రమము

౧. ఉదయం గం-౭ నుండి గం. ౧౧ వరకు హోమము, భజన శ్రవణము,

౨. మధ్యాహ్నము గం-౨ లనుండి గం ౪వరకు శంకాసమాధానము (వైదికధర్మవిషయములతో శంకగలవారికి సమాధానము యిచ్చుట.

౩. సాయంత్రం ౫ గంటలనుండి గం ౧౦ లవరకు భజనఉపన్యాసములు-

గమనింపు

స్త్రీలకు ప్రత్యేకస్థలము నిర్ణయము చేయనైనది. సభామండపములో బీడి, చుట్టలు, సిగిరెట్లు మొదలగునవి త్రాగకూడదు. కార్యక్రమము మార్చుటకు కార్యదర్శి లేక అధ్యక్షునకు హక్కుండగలదు. కార్యక్రమపు, తదితర వివరములు సభామంటపముయందుంచబడును.

నిజామాబాద్ (దక్షిణ) } ఇట్లు తమదర్శనాభిలాషి గణేష్‌ప్రసాద్‌జీ ఆర్యసమాజము కార్యదర్శి.

ఆంధ్రోద్యమ ప్రచారము

(ఆంధ్రజనసంఘము నల్లగొండ జిల్లా)

౩-౬-౪౬ ఫి. ౧౨-౬-౪౬ కు జరిగిన పని.

మొసంగి

ఈ గ్రామమునకు ఉత్తరం అరమైలుదూరమున "మార్కండేయ క్షేత్ర"మున్నది. దీనిధర్మకర్తలు రా. శేసెపల్లి రామారావు దేశముఖుగారు ఈజాతరలో జరిగినవిషయములు ఈదిగువ నుదహరింపబడుచున్నవి.

భజన సమాజములు

౧- అలుగడప్ప (మిర్యాలగూడెంతాలూకా)

౨- నక్కకుడి (దేవరకొండ తాలూకా)

౩- జువ్విగూడెం (దేవరకొండతాలూకా)

ఆదిమాంధ్ర భజనసమాజము

౪- భీమనపల్లి [దేవరకొండతాలూకా]

౫- మొసంగి [దేవరకొండతాలూకా]

మొత్తము ఈ ౫ సమాజములవారు స్పృశ్యాస్పృశ్యభేదము లేక సమ్మేళన, సజ్జనములను బడసియున్నారు-

[౧౫౦] దుకాణములు వివస్తువులుగల దుకాణములు ఆయాభాగములందు తీర్చబడి డిడ్లు పెరుగుకలిపినట్లుగాక ప్రత్యేకముగా చేర్పరచబడెను- సున్నము వేసిన రాళ్లచాలుతో చక్కని రోడ్లు చేయబడినవి-

ప్రజలు

దాదాపు ౧౦౦౦౦—౧౨౦౦౦ వేలకు మించియున్నారు. ఇందరిని రక్షకభటవ్యయమే రక్షించినది- ముందుకు డాక్టరుగారినిగూడా ఆహ్వానించెదమని సెలవిచ్చినారు-

కోడెలు

దేవరకొండ, ఆమ్రాబాదు అంబాడీతాండాలనుంచి మంచివిలువైనయెద్దులు ఇంచుమించు ౨౦౦౦ రూప్యములవిలువగలవి తెప్పించబడినవి- ప్రజాప్రముఖులకు ౩౦ ఉంగచప్పరములు వేయబడినవి-

ప్రదర్శనము

కొప్పోలు ప్రధానోపాధ్యాయులవారిచే యుక్తిదీపముద్వారా ప్రజాహిత విషయములు ౭-౬-౪౬ రాత్రి సమగ్రం ప్రజలకు నేత్రానందము నొనర్చబడినది-

ప్రబోధము

మ-ఘ-వ- నిజాముప్రభువుగారి జూబిలీవర్షన ఏకమత్యము ప్రభుభక్తి జీవకారుణ్యము మున్నగువని హరికథారూపముగా బోధింపనైనది-

చిట్యాల

ఇంచుమించు ౭౦గ్రామములు, ౧౪౦౦౦ జనసంఖ్యగలదు- రక్షకభటాధిపతి స్థానము టపాలాఖాన, ప్రాథమికపాఠశాల ఉన్నవి-

గ్రంథాలయము

శ్రీయుత హన్మంతరావుగారి కార్యదర్శిత్వమున [౨౫] సంవత్సరములక్రితము శ్రీరాజ్ఞీ విలాసగ్రంథాలయమును స్థాపించబడి ఉత్తరోత్తరవృద్ధిగా పుస్తకములు ద్విసహస్ర సంఖ్యాపరిమాణము పెంపొందినవి- ప్రభుత్వాధికారిగారిచే మాయినాచేయబడినట్లు తెలిసినది-

ఇట్లు,

జిల్లా పరిచారక-

పిడుగుచే మరణము

షంషాబాదు; ఖుర్దాదు ౩: ఈరోజు సాయంత్రము ౫గంటలకు బ్రహ్మాండమైనవర్షము తుఫానుగాలితో ప్రారంభించెను- చాలాకాలమువరకు వడగండ్లు కూడా పడినవి- ఈసందర్భమున ఒక పిడుగుకూడా పడుటచే ఒకవడ్డెరవాడు మరణించెను- ఈ ప్రాంతములో వర్షములు మిక్కిలిగానే యున్నవి- ఇందు పైరులు చాలానష్టపడి పోయినవి ప్రజలకు తెరవులేదు-

నిజాము రాష్ట్రాంధ్ర వివాహ సంస్కరణ మహాసభ స్థాపన

శ్రీ ఫాతేనాము ౧౩౪౬ ఫాల్గుణ ౧౫ వ తేదీ ఆదివారం నాటి అర్ధరాత్రి ౧౨ గంటలకు హనుమకొండ నగరంలో ... [illegible] ... శ్రీ రాజాశ్రీ పారుపల్లి వేంకట రాఘవరావు గారి ఆధ్వర్యమున ... వివాహ సంస్కరణముల విషయమై ... శ్రీ వారు ... వేంకట రాఘవరావు గారి యోజనా ప్రకారము ... [illegible] ... సభలో సుమారు ౧౦౦ మంది సభ్యులు పాల్గొనిరి

తీర్మానములు

౧. బాల్య వివాహములు వర విక్రయము, కన్యా విక్రయములు, కట్నములు మరియు ... [illegible] ... సభ్యులు ఏకగ్రీవముగా ఈ తీర్మానమును అంగీకరించిరి.

[illegible]

కార్యనిర్వాహకులు

అధ్యక్షులు — శ్రీ పారుపల్లి రంగారావు గారు ... [illegible]

ఉపాధ్యక్షులు — ... వేంకటనరసింహారావు గారు [హైకోర్టువకీలు]

ప్రధాన కార్యదర్శి — ... వేంకటరాఘవరావు గారు [దేశముఖు, దేశపాండ్యా ...]

కార్యదర్శి — ... [illegible]

[illegible]

నియమావళి

[illegible]

నీళ్లపంపులకై ఆలోచనలు

నిర్మల ౧౨ ఖుర్దాదు —

నిర్మల తాలూకా సాలిక నగరమందు చెరువులు మిక్కిలి గానుండుటచే ఈగ్రామములో నీటిపంపులు పెట్టునొక పద్ధతి అవలంబింపనున్నారు — బాటనుపర్యు మరియు ఫిల్టర్ హౌస్ నిర్మించుటకు ఈగ్రామమునకు ౧౨ — ౧౫ వేల రూపాయలు కల సొమ్ము కూడ ఈ గ్రామములో విద్యుచ్ఛక్తి యంత్రము నొకటి స్థాపింపవలెనని ఆలోచించుచున్నారు ఈపద్ధతి కార్యరూపము పొందగలందులకు అంగీకారము ఒకవేళ కలిగినచో ఈగ్రామములో ఇన్స్పెక్టర్ బంగ్లా మరియు ఆఫీసు వ్యయము చే నొక పదకము నిర్మించబడును —

“ప్రచారకులద్వారా వివాహములయందు ప్రచారము చేయవలయును

౭ కనీసము [౭] గురు సభ్యులు సమావేశమైనచో కార్యనిర్వాహక సభగా పరిగణింపబడును — కాని వారిలో అవధి కోరసభ్యులు [౭] గురు ఆయిన వుండవలయును

౮ ఏదేని అవసరమైనప్పుడు కార్యనిర్వాహకసభ్యులు మహాసభ సమావేశపరచుట కధికారము గలదు కనీసము ౨౫ మంది సభ్యులు చేరిన సభయే మహాసభగా పరిగణింపబడును

౯ సంవత్సరమునకు [౧] అణా చెల్లించిన వారుమాత్రమే సభ్యులుగా పరిగణింపబడుదురు

౧౦ కార్యదర్శిగారే కోశాధ్యక్షులు గానుండెదరు ఆవసరమునుబట్టి మహాసభాంగీకార ప్రకారము నియమముల మార్పుచేయవచ్చును

ఈ ప్రచారమును గురించిన కరపత్రములకు గాని లేక తదితర అవసర వ్యయములకుగాని కార్యదర్శిగారు ౧౦ రూపాయిలవరకు వ్యయపరచు అధికారముకలదు

ఇట్లు
సారపరాజు శేషగిరిరావు
గ్రంథాలయ కార్యదర్శి

ప్రయాణీకులు—రైల్వేబస్సులు

బస్సులు చాలవు

ఆసిఫాబాదుజిల్లా ప్రయాణీకుల కష్టములు

నిర్మలనుండి నిజామాబాదు రెండు మైళ్లదూరమునందున్నది వానిరెంటికిమధ్యగల స్టేషన్ గ్రామము అన్నియు పెద్దవే అయినందున ప్రయాణీకుల రాకపోకలుగూడా విశేషముగా నుండును నిర్మలనుండి నిజామాబాదునకు మూడు బస్సులను నిజామాబాదునుండి నిర్మలకుమూడు బస్సులును ప్రతిరోజు నడచుచుండును ఈబస్సులెప్పుడును బయలుదేరును మొదటగ్రామమునందే ప్రయాణీకులు నిండిపోవుదురు ఇందుచేత మధ్య గ్రామములందు చేరుకొనియు ఎదురుచూచు ప్రయాణీకులకు బస్సులలో స్థలము దొరకదు ... [illegible] ... శ్రీ ప్రయాణీకులకు చాలా కష్టముగానుండును ఆసిఫాబాదు ఆదిలాబాదు ... [illegible] ... నడచుమార్గమైనందున ప్రయాణీకులెల్లప్పుడును ... చిన్న బస్సులనడచుచుండుటచే ... [illegible] ... ఇంకొకమోటారు బస్సు ఏర్పరచుటయు పెద్ద గ్రామములయందు ఒకమోటారు నిలవయుంచి అవసరమైనప్పుడు ఉపయోగించుటయు ప్రజలకోరిక

వడగండ్లచే నల్గురి మరణము

కొన్నిరోజుల క్రితము అర్మూరు తాలూకాలో తుఫానుతో వర్షము మరియు వడగండ్లచే ఒకనది ప్రవాహము వడిగా ప్రవహించుచుండగా అందు ఒకగొల్లవాడు, ఒకపశువు కొట్టుకొనిపోయి మరణించిరి ... వడగండ్లు తగిలి ... ఒకవృద్ధస్త్రీయును మరణించిరి

మోటరుప్రమాదము

(విలేఖరి)

మహేశ్వరం, ౧-౮-౧౩౪౬

ఈశ్వర సం॥ చైత్ర శుద్ధ ... నాడు మోటరు వేగముగా వెళ్ళుచుండగా ... [illegible]

సింగరేణి కాలరీయందు

(ఒక విలేఖరి)

[illegible]

స్త్రీ శవము

నిజామాబాదు ఖుర్దాదు ౧౧ —

[illegible]

మాన్యాలునిర్మాణము

జడ్చర్ల, ఖుర్దాదు ౯ —

[illegible]



గోలకొండ పత్రిక

ధాతనామ సం॥ర చైత్రబ॥ ౧

సోమవారము

గస్తీ నిషేధము

స్వాతంత్ర్యనిరోధకపు ఆజ్ఞయే "గస్తీ నిషేధ"మని మనరాష్ట్రములో విద్యావంతులందరు తెలుసుకొనినసంగతే. ఈ విషయములో ఎన్నియోమారులు సభలు జరిగెను. తీర్మానములయ్యెను. ప్రభుత్వాధికారులతో సంప్రతింపులు జరిగెను. తుదకేమియుఫలితము తేలకపోయెను ఈగస్తీ కేవలము రాజకీయసభలకే అని మొదట ప్రయోగింపబడెను కాని సాంఘికసభలకు, విజ్ఞానసభలకు, ఎలెక్షన్ వంటిసభలకు, రజతోత్సవమువంటిసభలకు, నాల్గిరాసభలకు, దేవాలయములలోనిసభలకును, మసీదులలో "వాజ్" లకు, చర్చిలలోనిసమావేశములకు, ఇదంతగా వర్తింపదను కొనుచుంటిమి. వర్తించినను అధికారులకు ఇట్టిసభను ఈ తారీఖునాడు ఈస్థలములుచేయుచున్నాము అని తెలిపినచాలునని అనుకొంటిమి. ఎన్నియోమారులు సభలకనుమతికై ప్రజలుముప్పతిప్పలు పడుటయేముచూచుచున్నాము. ఆంధ్ర మహాసభకు ౧౦ దినాలకు ముందు తెలుపుటకుమారుగా ౪-౫ మాసములు అనగా ౧౨౦-౧౫౦ దినాలకు ముందేవినతిపత్రములద్వారా, ప్రార్థనపత్రముల ద్వారా తెలుపుకొనుచున్నారు. కానిసభలు అగుటకు వారము పది దినాలకుముందు అనుజ్ఞదొరకుచున్నది.

కర్నాటక పరిషత్తువారున్ను ౩-౪ మాసాలకుముందే సెలవడిగిరి. అదియు అడేగతిపొందెను. గతసంవత్సరములలో ఒక "మహ్బూబాబాదు తాలూక్దారుగారి" విషయమున్ను. ఒక "ఖమ్మమ్మెట్టు తాలూక్దారు" గారి విషయమున్ను వ్రాసియుంటిమి. కొందరిపాఠకులకైనా ఆముచ్చట్లుజ్ఞాపకముండియుండును.

ఇప్పుడు మరియిద్దరు తాలూక్దార్లను గురించి వ్రాయవలసినందులకు అత్యంతముగాచింతిల్లుచున్నాము. వారెవ్వరనిన (౧) కరీంనగరు తాలూక్దారుగారున్ను, (౨) నల్లగొండజిల్లా తాలూక్దారుగారున్ను. ఈసభలవిషయమైయుభయులదోక్షేపణీయముగాయున్నది.

కరీంనగరులో బహుకాలమునుండియు ప్రజలద్రవ్యముచేతనే కేవలము ప్రజాప్రోత్సాహముచేతనే నడుపబడు విజ్ఞానప్రచారిణీగ్రంథనిలయముయొక్క వార్షికోత్సవము ఈ ౧౯, ౨౦ ఖుర్దాదులలో ఏర్పాటైయుండెను. మొదలు తహసీలుదారుగారిని ప్రార్థించగావారు అనుకూలముగా సెలవియ్యవచ్చునని వ్రాసిరట ఇదంతయు గస్తీ నిషేధ లో చూపబడిన ౧౦ దినాలకాలముకన్న పూర్వమేఅనగా సభజరుగుటకు ౨౦ దినాలముందు వ్యవహారముచేసిరట. కాని తాలుక్దారుగారు ౭వ ఖుర్దాదునాడు తహసీల్దారుగారికివ్రాసినదేమనగా,

"గ్రంథాలయముయొక్క నివేదికను గురించియె యుపన్యాసములు జరుగునట్లైన సెలవియ్యవచ్చును. రాజకీయములెట్టివియు నుండనట్లుగా అభ్యర్థులనుండి ఖరార్లు వ్రాయించుకొన గలరు. మరియు ఏయుపన్యాసములగునో అవి ముందుముందుగానే తహసీలులో దాఖల్ చేయించుకొని వాటిని పరిశీలించవలసినది. అవిసంపూర్తిగా రాజకీయేతరోపన్యాసములేనా? మరియు అవి కేవలము గ్రంథాలయప్రారంభోత్సవముల వరకే పరిమితికలిగినవా? అనువిషయమునుపరిశోధించవలెను."

ఇవి తాలూక్దారుగారి వాక్యములు గ్రంథాలయవార్షికోత్సవములలో ఈదేశమందుగాని మరి యేదేశమందుగాని ఎట్టిమేధావంతులైనను కేవలముగ్రంథాలయనివేదికనుగురించియే మాట్లాడుదురా? నివేదికనుగురించి యేమిమాట్లాడవలసియుండును. "బాగున్నది లేక బాగుగాలేదు లేకమధ్యస్థముగానున్నది" ఈ మూడభిప్రాయములేకదా యియ్యవలసియుండును. ఇంతమాత్రమునకని తాలూకాదారుగారే ఒకపూట తమదారాలోచేసి పోవచ్చును.

మరియు ఉపన్యాసములిచ్చు వారు తాముచెప్పబోవు ఉపన్యాసములను పూర్తిగా వ్రాసి తాలూక్దారుగారో తహసిల్దారుగారో పరిశోధించుటకై పంపవలసినంతటి కష్టమునకు ఎవరులోబడుదురు. ఇదిసనదులకోరకుగాని, బిరుదములకోరకుగాని, సిద్ధపరచువ్యాసములు (desertations) కావుకదా? ఇంతటితీవ్రపరీక్షకు లోనగుటకు!

ఇంకొకతమాషా, దరఖాస్తుయిచ్చునది "గ్రంథాలయసభకు" తాలూక్దారు గారు అనుకొనునది లేక ఆజ్ఞాపించునది "గ్రంథాలయస్థాపనోత్సవములకు" గ్రంథాలయ మెన్నడో స్థాపించబడినది.ఇప్పుడు తత్సంబంధమగు వార్షికోత్సవము. ఈ సంగతి దరఖాస్తులో తెలుపుకొనినను తాలూక్దారుగారు స్థాపనోత్సవములు (ఇస్తితాహీమరాసిం) చేయుమనుచున్నారెందులకో?

ఇంక నల్లగొండజిల్లా తాలూక్దారు గారి సంగతి. వారి దివ్యసన్నిధానములోనికి నల్లగొండ జిల్లాసంఘమువారు సంఘవార్షికోత్సవము హుజూరునగరములో చేయుటకై ఖుర్దాదు ౩౧ వ తారీఖు ఏర్పాటుచేసుకొని అనుమతికై ప్రార్థనాపత్ర మంపుకొనినారనియు అందుపై శ్రీతాలుక్దారుగారు ఉపన్యాసముల సారాంశములను పంపుమనియు ఆజ్ఞాపించినారట! ఇంకను ఇట్టివిషయములె, తమ ఆజ్ఞలో తెలిపినారట.

కేవలము విజ్ఞానవిషయములకు సంబంధించినట్టియు, సంఘాభివృద్ధికి సంబంధించినట్టియునగు సభల యనుమతికై యిట్టి యిబ్బందులు పెట్టుట సరియైనది కాదు. గ్రామజనులకు దీనివలన చాల యిబ్బందులున్నవి. వారు తమగ్రామములకు బహుదూరముగానుండు జిల్లాకు పోవుట, పోవుటలో ద్రవ్యము ఖర్చుపెట్టుకొనుట, తాలుక్దారుగారివద్దికి ఉర్దూలో తాము వ్రాయించుకొన్న దరఖాస్తు తిప్పలుపడి ప్రవేశము చేయించుకొనుటఅటుపైపై సూచించినవిధమున జవాబులుదొరకుట, అపై మందభాగ్యులు చేసినట్లుగా సభలు నిలిపివేసి మరల తాలుక్దారుగారికి ప్రార్థనలు దీనముగావ్రాసి పంపుకొనుట, అపై తమఅదృష్టమును పరీక్షించుకొనుట ఇన్ని అవస్థలుపడుటకన్న "శంభో! శంకర! తవచరణం మే భవశరణం" అని ముక్కుపట్టుకొని యింటిలోనే జపమాలత్రిప్పుచు కూర్చుండినయింత ముక్తియైన లభించుగదాయని కొందరనుకొనెదరు.

పూర్వమొకతడవ హైద్రాబాదునాయకులు సర్ క్రెంచిగారివద్దకునెళ్లిమనవి జేయగావారుఓపికతోవిని ఓదార్చి సభలకనుమతియిచ్చుటలోఏలాటియిబ్బందులుండకుండుటకై తాలూక్దార్లకుఆజ్ఞలంపెదమని చెప్పినట్లు ప్రకటితమై యుండుట కూడా జ్ఞాపకము. ఆ క్రెంచిదొరవారి వాగ్దానముపృథ్వియేనా? ప్రభుత్వమువారీ విషయములను పునరాలోచించి గొప్ప సెలవంటి తమప్రజలకు వాక్స్వాతంత్ర్యవిషయమున తాలూక్దార్లు ముప్పతిప్పలు పెట్టనట్లుగాను, సెలవుఇచ్చుటలోగస్తీలోని ౧౦దినాలలోనే యిచ్చుట చాలయవసరమనియు, ఆజ్ఞలు గావింపవలసినదని కోరుచున్నాము.

తుపాను—వడగండ్లు

సిర్పూరు ఖుర్దాదు ౯:—

ఈతాలూకా గ్రామములో వేడిఎక్కువ. ఈరోజులలో పగలంతయుభరించరానిఎండ, రాత్రంతయు సహించనివరము. మధ్యమధ్య వడగండ్లుపడుచుండును. తుఫానుగాలిచేపూరియిండ్లు, రేకుయిండ్లుపైకిలేచిపోయినవి. పెద్దపెద్దవృక్షములు నేలకూలినవి. ఈబీభత్సము చేభాజీపేట మరియు బెల్లంపెల్లితోద్దులుఅచ్చటచ్చట చెడిపోయినవని తెలియుచున్నది. కొత్తపేట మరియు ఆసిఫాబాదు మధ్యకొన్నియుచుపస్తంభములుసహితము నేలకూలినవి. కొన్ని పంగిపోయినవి

శ్రీ అంజనేయ

ఆంధ్ర పాఠశాల వార్షికోత్సవము

ఫీల్‌ఖానా, హైదరాబాద్ (ద)

శ్రీ ఈశ్వరనామసం॥ చైత్రశు॥ ౫ గురువారము (౧౯౩౭-౪-౧౫, ౧౧-౭-౪౬) సాయంత్రము ౫గంటలకు శ్రీరాజా బంశీలాల్ సేటుగారి యధ్యక్షతక్రింద జరుపబడెను. శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి: ఓ.బి.ఇ-గారు ప్రారంభోత్సవమును జరుప దయతో అంగీకరించిరి.గాని కారణాంతరమువలన వారు రాజాలకపోయిరి. సభకు శ్రీరాజా పన్నాలాలుసేటు, శ్రీరాజా గోవర్ధనలాల్ సేటు, డివిజనల్ ఇన్‌స్పెక్టరుఆఫ్ స్కూల్సుగారగు శ్రీ మౌల్వీ సయ్యదుఅలీఅక్బరు, ఎం.ఏ-గారు. ఆంధ్ర మహాసభాధ్యక్షులగు కొండా వేంకటరంగారెడ్డి, తెలుకుంట్ల వెంకటేశ్వరరావు గార్లును మరియు సుమారు ౫౦౦ పుర ప్రముఖులును సభ నలంకరించిరి,

దైవప్రార్థన అయినపిదప పాఠశాల కార్యదర్శిగారగు శ్రీ ఎం- నరసింహ అయ్యంగారు అధ్యక్షులను ఎన్నుకొనిరి. కార్యదర్శిగారుఅధ్యక్షులకును మరికొందరు విఖ్యాత పురుషులకును పుష్పమాలలనర్పించిరి-చి॥ సౌ॥ పద్మావతియను బాలిక కార్యదర్శిగారి పక్షమున అధ్యక్షులకు సంస్కృతభాషయందు స్వాగత పత్రమును సమర్పించెను. పాఠశాల ప్రధానోపాధ్యాయులగు సాహిత్యశిరోమణి కే-ఆర్-నటరాజశర్మ గారు పాఠశాలనివేదికను చదివిరి-చి, గంగిలక్ష్మీనారాయణ గుమ్మిడివెల్ల చంద్రయ్య అను ఇరువురుబాలురు సంస్కృత భాషను గురించి సంభాషణముసల్పిరి-కొలదిబాలురు ఆంధ్ర పద్యములనుచదివి సభికులమనస్సును రంజింపజేసిరి. తమపరి శ్రీ॥ ఉ-వే-ప్ర- వ్యాకరణ శిరోమణి సి-హెచ్-రంగాచార్యులు సంస్కృతభాషయొక్క ప్రాశస్త్యమును గురించి గంభీరముగ నుపన్యసించుచు నేటికాలమున పాశ్చాత్యులకీభాషయెడగల యభిమానమును, వారి పరిశ్రమను, సంస్కృతభాషావశ్యకతను గురించియు చక్కగ వివరపరచిరి-దక్కన్ వైశ్యపత్రిక సంపాదకులు శ్రీ బాలకవి జవ్వాజి సుబ్బరాయ గుప్తగారు ఆంధ్రభాషకును సంస్కృత భాషకునుగల సంబంధమును వివరపరచుచు సంస్కృతభాషయందు వైశ్యులకుగూడ శ్రద్ధ గలుగ వలెనని వక్కాణించిరి-శ్రీ సింహపురి పీరం దివాంజీగారను శ్రీ శృంగేరి బిలింగప్పగారు మరికొందరు నుపన్యసించిరి-

ఉపన్యాసానంతర మధ్యక్షులవారొక బాలికకు నొకబాలునికని సంస్కృతభాషయందు దక్షతాభ్యాసమును స్వహస్తముతో గావించిరి. పిమ్మట ఆంధ్రమహా సభాధ్యక్షులగు శ్రీ కొండా వేంకటరంగారెడ్డిగారు, హైకోర్టు వకీలు వారు మధ్యభాషలో పాఠశాల నివేదికను తెల్పిరి

అధ్యక్షులవారు బాలురకు పారితోషికములనొసంగిరి, పిదప వారుహిందీభాషలో ఉపన్యసించుచు, ఉపన్యాసకుల యభిప్రాయములను మరికొన్ని నిదర్శనములతో బలపరచిరి. ఇట్టి సమావేశముచే బాలురకేగాక ప్రజలకును విజ్ఞానవికాశమునకవకాశముగలదని వాక్రుచ్చిరి-దేశభాషలతోపాటు సంస్కృత భాషను ప్రాధాన్యముగ నభ్యసించి మన పూర్వగౌరవమును నిలబెట్టవలెననియు, నేడారంభించిన యీకార్యము శుభముగ వర్ధిల్లవలెనియు నాశీర్వదించిరి-సభకు విచ్చేసియుండిన ప్రముఖులకు కృతజ్ఞతావందనములను కార్యదర్శిగారర్పించిరి. షిబిజనలు ఇన్‌స్పెక్టరు గారు పాఠశాలకు తగు ప్రోత్సాహ మొసగుదునని సెలవిచ్చిరి. పాఠశాల సహాయోపాధ్యాయులగు శ్రీ॥ తి. రాధాకిషన్ రావుగారిచే గ్రథితమగు మంగళ గీతములను సౌ॥ భ॥ అంబాదేవమ్మ గానము చేసెను సభ ముగిసెను—

మా. నర్సింహ అయ్యంగారు

కార్యదర్శి.

ప్రధానామాత్యునితో మొఱపెట్టుకొనిన హిందువుల ప్రత్యర్థులు

ప్రధానామాత్యునితో మహమ్మదీయ సంఘమువారి సూచన

హైద్రాబాదు, ఖుర్దాదుగర.

ప్రధానామాత్యులగు రైటుఆనరబిల్ నవాబు సర్ హైదరునవాజుజంగు బహద్దరుగారికి "మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్" అనువారు ఈక్రింది సూచనవిజ్ఞప్తి పెట్టుకొనిరి. అందిట్లు గలదు–

స్థానికపత్రికలలో, శ్రీకాశీనాథరావు వైద్యాగారి నాయకత్వమున ఒక హిందూవర్గము తమను సందర్శించిన సందర్భమున విన్నవించుకొనినవానిలో, హిందువులకు నూటికి౫౦ మందికి ప్రభుత్వోద్యోగములు ఇవ్వబడుటకు కోరబడినట్లును ఆవిషయమై తాము సానుకూలమ్యావిన్నట్లు ప్రకటింపబడినట్లును చూడనైనది.

ఈరాష్ట్రములో ప్రాతినిధ్యసంఘమను సంఘమునుగూర్చిన విషయములందును తమశ్రద్ధ మరల్చుట అత్యవసరమని తలచుచున్నది.

౧. ఎవరినాయకత్వమున ఈ వర్గము వచ్చినదో ఆనాయకుడు, నిజాంరాష్ట్రీయుడు కాకపోవుటయేగాక, నిజాంరాష్ట్రపు పద్ధతియందుగాని, హిందూమహమ్మదీయులలోగల పరస్పరమైత్రియందుగాని అనుభవము కలిగియున్నవాడు కాడు కావున అతని నాయకత్వమును పాటింపకూడదు.

౨. స్థాయిసంఘమునకు పేర ఈవిషయము బయటపెట్టబడి, నిజాంరాష్ట్రపు రైతుల పేరుతో ఇవ్వబడుట కేవలమిదియొక దౌర్జన్యము. ఈసంఘమునకు నిజాంరాష్ట్రపు రైతులకును నిజముగా ఏమాత్రము సంబంధము లేదని ఎన్నో పర్యాయములు హిందువుల పక్షమున నే పత్రికలలో తెల్పబడియుండెను.

౩. కల్పితమగు ఈసంఘములో ఎక్కువగా రాష్ట్రేతరులు చేరియున్నారు. వీరిప్పుడు మజాతీయమనస్పర్థలకు కారకులైనారు.

౪. హక్కుల సంరక్షణవిషయములో ప్రభుత్వ మెప్పుడును పక్షపాతముగ నుండలేదు. ఇట్లు వీరు ఒకకల్పితసంఘము ద్వారా ప్రత్యేకజాతీయహక్కులకోరుట, ఇతరజాతివారినిపై ద్వేషభావముపై నడచుకొనుటకు ఆరోపించుటయైనది.

౫. ప్రభుత్వమువారు ఈజాతీయపద్ధతిని అంగీకరించినయెడల, మేముకూడా మాకోరికలు విధిలేక అడుగవలసివచ్చును. జాతీయస్పర్ధ లేర్పడునని మేము, మతమందును, సాంఘికమందును, పరపతియందును హీనముగనున్న పుటికి మేము ఏవిధమైనకోరికలు కోరియుండలేదు.

౬. ఈరాష్ట్రములో హిందూసోదరుల కెన్నియో శాశ్వతసౌకర్యములుగలవు. మహమ్మదీయులకు ఉద్యోగమే శరణ్యమైనది. ఈఉద్యోగములందుకూడా (నూటికి ౯౫మంది ప్రత్యేకసౌకర్యములుగల)వారికే స్థానకల్పించి ముసల్మానులను వానినుండికూడా తీసివేయబడి,ఇతరసౌకర్యములు వారికొసలనే శాశ్వతపరచబడినయెడల, మహమ్మదీయులా పరిస్థితికంటె అన్యాయమైన అబద్ధముకాను.

౭. రైతులకు శాశ్వతమైన జీవనోపాధికల్పించి, నిరుద్యోగముచే పీడింపబడుచున్నవారిని కష్టములనుండి తొలగించుట ప్రతిప్రభుత్వముయొక్క ప్రధానలక్ష్యము–ప్రస్తుతకాలమున పటేలు, పట్వారీలు మొదలుకొని ఉన్నతోద్యోగములవరకు హిందువులే మిక్కిలి సంఖ్యకుగలరు– మహమ్మదీయులకు ఆఉద్యోగ సౌకర్యములుకూడా అవసరములేదని ఆ కల్పితసంఘముయొక్క కోరికలపై తేలిన అంశము– ప్రభుత్వమేకనుక వారికోరికల అంగీకరించిన మేము నిరాధారులమైపోవుదుము– కావున

వీరికోరికలవిషయమై ఆలోచించుటకుముందు, మేముకూడా మాకోరికల తెల్పుటకు అవకాశమిచ్చుచు, సరియగు తేదీ, దినము ఎఱుకపరచిన మాసంఘముయొక్క వర్గము మీసందర్శనభాగ్యము పొందసిద్ధముగనున్నాము.

బూర్గుల రామకిషన్ రావుగారు
బి. ఏ., ఎల్ ఎల్. బి.

వీరు హైద్రాబాదు పురపాలకసంఘపు మూడవవార్డు (బైరూన్)నకు రాబోవు ఎన్నికలలోకూడా ఇదేవార్డునకు అభ్యర్థిగానుందురు.

ఉప్పరిగూడెంలో స్త్రీల సమావేశము

(విలేఖరి)

శ్రీమద్వినందగిరి ఇందిరాదేవిగారి యాజమాన్యముక్రింద ౨౩-౪-౩౭ శుక్రవారం సాయంకాలము ఉప్పరిగూడెం[చావిని]లో స్త్రీల సమావేశము జరిగినది– శ్రీమతియల్లాప్రగడ సీతాకుమారిగారు, బి, రత్నమ్మగారు, కటారి విమలాదేవిగారు–శానిలియశోదాదేవిగారు– కంటె వేంకటరమణమ్మగారు స్త్రీవిద్య,బాల్యవివాహము, మద్యపానము, జీవహింస, స్త్రీలకర్తవ్యము మొదలగువిషయములనుగూర్చి ఉపన్యసించిరి– బి, రత్నమ్మగారు పిల్లలవాయిద్యముచేత ప్రేక్షకులాంద్రజనుల యానందింపజేసిరి– అధ్యక్షురాలు గాంభీర్యముగా వివిధ విషయములగూర్చి సుపన్యసించిరి– ఈసమావేశమ అచ్చటి యువజనసంఘపక్షమున జరిగినది, సుమారు వందమంది స్త్రీలు వచ్చి, రేపు సంపడిలేమండి ఉపన్యాసకురాండ్రు చెప్పువిషయములను శ్రద్ధతో గమనించుచుండిరి అధ్యక్షురాలును, ఉపన్యాసకురాండ్రును పుష్పహారములచేత సత్కరింపబడిరి, అచ్చట యువజనసంఘ కార్యదర్శియగు టి, యాదగిరిరావుగారి కృతజ్ఞతావందనములతో సభముగిసెను:

బ్రహ్మోత్సవము

(విలేఖరి)

౨౨-౪-౩౭

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకులగు శ్రీ రంగనాథస్వామివారి సన్నిధి ఇమాంబావి, సికింద్రాబాదులో స్వస్తిశ్రీ ఈశ్వరనామసం|| చైత్ర బ||౫ బుధవారమునకు సరియగు ౧౯౩౭సం|| ఏప్రిల్ నె|| ౨౮ తేది మొదలుకొని అదే చైత్రబ||౧౩ శనివారం మే ౧వ తేది పర్యంతం శ్రీస్వామివారికి బ్రహ్మోత్సవముజరుగును,

ప్రతిరోజు ఉదయము సాయంకాలము రెండువేళలలో తిరువీధిఉత్సవములు, మధ్యాహ్నం తిరుమంజనోత్సవముజరుగును– గావున భగవద్భక్తులు సకాలమునకువచ్చి స్వామివారిని సేవించి తీర్థప్రసాదములను స్వీకరించి కృతార్థులుకాగలరని కోరుచున్నాను,మే ౧వ తేది గాఢరాగను రథోత్సవము జరుగును.

అంజుమన్ తరక్కీ ఉర్దూకై ఉద్యోగుల తగ్గింపు

ఉస్మానియా విశ్వవిద్యాలయ పక్షమున ౧౪వేల రూపాయీలసహాయము

హైద్రాబాదు, ఖుర్దాదు౧౯:—

ప్రభుత్వ భాషాంతరీకరణ శాఖలో కొన్ని పదవులను తగ్గించుచున్నారు. అందు అనువాదకులు, పెక్కు ఉద్యోగి ఒకటంట్రోలు గలరు. ఉస్మానియా విశ్వవిద్యాలయపక్షమున అంజుమన్ తరక్కీ ఉర్దూ వారికి సంవత్సరమునకు ౧౪వేల రూపాయిల సహాయము చేయబోవుచున్నారు. అందువలన పైతగ్గింపులు అవసరమైనవి. ఈశాఖలో మొత్తము ౨౧మంది అనువాదకులుకలరు. అందుమందిని తీసివేయబడుదురు. ఇందుచే ఉద్యోగస్థులు చాలా దిగులు పడుచున్నారు,

రోడ్డు నిర్మాణము

అర్మూరునుండి జగిత్యాల వరకు మెటల్ అంచాజికొరకు ౧౮౧౦౦౦లు, మరియు కామారెడ్డి–సిరిసిల్ల రోడ్డుపై మెటల్ అంచాజి కొరకై ౫౦వేలు ౯౫ రూపాయీలు అనుమతించిరని తెలియుచున్నది.

మత కలహాలు

హాజారిబాగు, ఏప్రిల్ ౨౧

హాజారిబాగ్ పట్టణమునకు మూడుమైళ్ల దూరములోఉన్న కొర్రేఅను గ్రామమున హిందువులకు మహమ్మదీయులకు కలిగిన సంఘర్షణలో ఉభయపక్షములవారికిని చాలమందికి గాయములు తగిలెను.

శ్రీరామనవమినాడు హిందువులు ఒకఉత్సవమును బయలుదేరి మహమ్మదీయులు ఎక్కువగాఉన్న వీధులలోనుంచి ఊరేగించుచుండిరి–

బక్రీదుపండుగనుండియు అచ్చటలో మహమ్మదీయులకును హిందువులకును కొంత అలజడి కలిగియుండెను. అప్పుడే గరర పెద్దలనుల పలులో పెట్టిరి.

గానిఫలితమే ఈకొట్లాట.

పాట్నా జిల్లా, ఫూసెలియా అనేగ్రామములో హిందూముస్లింకొట్లాటలో ఇద్దరు మహమ్మదీయ స్త్రీలు చనిపోయినారు.ముగ్గురుగాయపడిరి. ఒకముక్కుపురాణికి కత్తులు కర్రలతో హిందూవూరేగింపును అటంకపరచిరి. అసలుయింతకుముందు ఫూసెలియాలో [పాట్నాజిల్లా]ఏప్రియలు ౧౧వ తేదీ సాయంత్రం ఒకకొమ్మ్మజరిగింది. హిందువులు సంకీర్తనసభలతో వూరేగుతూ ఒకమసీదుదారిసే వెళ్లిరి. ఇంతకుముందు హిందువులసంకీర్తనలను అడుగాపవని అదాల పోనివ్వవలసెందని హిందూమహమ్మదీయులకు సమాధానము కలిగించిందిగదా మెంటు. కాని దీనికి విఫ్లాటే మూసరింపుంటు, కలుదేవిజనులు అక్కసతో అపడిన వచ్చానే నూ ఆనేభయంతో శాంతిస్థాపనకు మసీదుదగ్గరనున్నారు. వూరేగింపు జట్లుజట్లుగ సాయంకాలం ౫గంటలనుంచి జరుగుతూవచ్చింది. ఆమసీదుదగ్గర పవమానం గాజరిగిపోతుంది. కాని ఒకజట్టు కాలపాంల అదారినిపోతూ చప్పట్లతో "జై శ్రీరామ్"అని అన్నారు. మహమ్మదీయులకుకోపం కలిగింది.కాని శాంతిస్థాపనప్రభుత్వోద్యోగులు పూనుకున్నారు. కానిఒకజట్టులో సుమారు ౨౧,౨౫, మహమ్మదీయులుకత్తులతో ఆయుధములతో దండెత్తివూరేగింపును అడ్డగించారు. మేజిస్ట్రేటుపోలీసువారు శక్తికొలది శాంతిస్థాపనానికి పూనుకున్నారుకాని లాభం లేకపోయింది. ఫలితం ఒక మహమ్మదీయునికి భుజంవిరిగింది ఒకహిందువునికి కఱ్ఱదెబ్బలు తలపగిలింది– అందులో ముగ్గురు ఆడవాళ్లకు తీవ్రతర గాయములుతగిలి ఇద్దరు చనిపోయినారు– ఈలోపల హిందువులు మహమ్మదీయులయిండ్లను ముట్టడించిరి– పోలీసుసహాయంచేత అంతా చల్లబడింది– కేసువిచారణ జరుగుతోంది. ప్రధానమేజస్ట్రేటు అదాలతుస్థలానికి ఈనెల ౨౧వ తేదీని వచ్చునని తెలియుచున్నది.

అలోప్లా, ఏప్రిలు ౧౨

బస్తీజిల్లా, ఖలీలాబాదుతహస్సీలు,హార్థిగ్రామములో నిన్నను హిందువులు మహమ్మదీయులు కొట్లాడుకొని, ముగ్గురు చనిపోయిరి, ముప్పదిమంది గాయములుపొందిరి– బక్రీదు పండుగనాటినుండి ఉభయులకుమధ్యపుట్టిన కలహము మొహర్రంపండుగనాడు మరింత అధికమై, తుదకు నిన్నమకొట్లాటజరిగెను– ఇరువదినాలుగు గృహములు లూటీచేయబడి,తగులబెట్టబడెను. బస్తీనుండి జిల్లామేజిస్ట్రేటు, పోలీసులు. అక్కడకువెళ్లి, పదువాగ్గురకు ఆరెస్టుచేసిరి–

నిన్నరాత్రి ఈయూరిమసీదులో బూడిదకనబడెను– తమ మతగ్రంధములు కాల్చివేయబడినట్లుభావించి ముసల్మానులు ఉద్రేకముతో మసీదులోగూడిరి– ఇంతలో జిల్లాపోలీసునూపరింటెండెంటు అచ్చటికివచ్చి శాంతమును సమకూర్చిరి–

సింధు హైదరాబాదు నగర అవరపులోపల జిల్లాపోలీసు చట్టములోని ౧౪౪వ సెక్షను అమలుపరచి ప్రయోగించబడెను– లాఠీలపైనిషేధము విధించబడెను–శాంతిసంస్థాపనమునకై, సాయంకాలమున సభజరుపుచున్నారని జిల్లాకర్త. హిందూముసల్మాను నాయకులను సమావేశపరచిరి– పరిస్థితులు మామూలుగనేయున్నవి హిందువులే అధికముగనున్న భాగమున మసీదున్నది– మసీదులో ఖురానుగ్రంథములను మూడు ఇతర పవిత్రగ్రంథములను ఉంచబడియుండెను– అవియన్నియు పదిలముగనేయుండెను– అట్లుండియు, నిన్నరాత్రి బూడిదకనబడినందున నేటి ఉదయమున సుమారు యేబదిమంది ముసల్మానులు అచ్చట మూకచేరి హిందువులతోకలబడిరి– ముగ్గురు హిందువులకు గాయములుతగిలినవి– రెండు హిందూదుకాణముల కవాటములు అగుపడునటులే పగులగొట్టబడి, బలవంతముగలోనికి ప్రవేశింపబడినట్లు తెలియుచున్నది– జిల్లామేజిస్ట్రేటు గోలాప్ ఐ–సి–యస్ వెంటనే అచ్చటికేగి, విచారణలను పూర్తిగచేయుదునని అగుంపుతో చెప్పినట్లును, శాంతమువహించవలెనని కోరినట్లును తెలియుచున్నది–

నేడుదయమున జరిగిన అల్లరులకు ప్రతిఫలముగ ఇరువురుముసల్మానులు అరెస్టు చేయబడిరి–

ఈకలహములో ఇరువురు హిందువులు మాత్రము గాయపడిరని అధికారులు తెలుపుచున్నారు–

ప్రస్తుత మానవజాతిలో రెండే తెగలు

తోటిమానవుల స్వాతంత్ర్యము ధిక్కరించుట

తమ స్వాతంత్ర్యమును రక్షించుకొనలేకపోవుట

రవీంద్రుని వాక్యములు

శాంతినికేతనము: ఏప్రిల్ ౧౭: — నేటియుదయము విశ్వభారతి మందిరములో శాంతినికేతనమునకు చైనావారు ఒసంగిన చైనాభవనమును రవీంద్రనాథ్ టాగూరుగారు తెరచిరి.

ప్రారంభోపన్యాసము గావించుచు రవీంద్రనాథ్ టాగూరు ఈక్రిందిసంగతులు తెలిపెను.

చైనావారు, భారతీయులు ఒకరితోనొకరు పోరాడుచు యుద్ధరంగములో కలిసికొనలేదు. ఆదర్శస్నేహితులుగా పరస్పరవిరాళములతో ఒక బాంధవ్యము నేర్పరచుకొనిరి.

౧౮౦౦ ఏండ్లక్రితము చైనాకు భారతీయులకు స్నేహబాంధవ్యములు తిరిగి యీనాడు ప్రతిష్ఠచేయుభాగ్యము నాకుగలిగినందులకు నానందోత్సాహము తెలిపెదను.

రవీంద్రనాథ్ టాగూరుగారు

కొన్నియేండ్లక్రితము నేను చైనావెళ్లినపుడు చైనాస్నేహితుల కిట్లుచెప్పితిని. "మనము తిరిగి గమించిపోయిన స్నేహభావము వర్ధిల్లచేయుదము. మేమిప్పుడు పూర్వ భారతీయులవంటి తేజోవంతులము కాము. వారికున్న ధీశక్తి మాకులేదు. భారతీయులందరము బానిసబానిసలము. మాకు రాజకీయ సైన్య, వ్యాపారాధికారము లేవియును లేవు. అందుచేత మేము భౌతికముగా మీకు సాయము చేయుటకు లేదు. అయినను మీ అతిథులముగా మీ సోదరులముగా మిమ్ములనుకలిసికొనవచ్చును. నేనుమాదేశములో ఒకసంస్థను స్థాపించితిని. దానిద్వారా అఖిలప్రపంచ జాతులను కలిసికొనుచుట దానిసందేశము. పరస్పరములో మనవారును ఇటీవల వారి ప్రస్తుత్వము లూచుకొనవచ్చును. కాని [illegible] అనుకరణము వలదు, దివ్యమైన స[illegible] కలిసిచేయుదుముగాక" అని [illegible] ప్రజల [illegible] మానవులందరును ఒక్కటే [illegible] క్రమము స్థాపించుటకు త్యాగము చే[illegible]

యుటకు సిద్ధముగా ఉన్న వారికందరికిని స్వాగతమొసంగెను.

మానవులు రోజురోజునకు కలిసికొనుచునేయున్నారు. కాని ఎప్పటికిని 'ఎవరివారేయము వారికే' అయిపోవుచున్నారు. అంతేకానిఒకరినొకరు అర్థముచేసికొని హృదయములలో కలిసిమెలసి వర్తించుటలేదు.

ప్రస్తుతము మానవజాతిలో రెండే తెగలు, ఒకటి, తోడిమానవుల స్వాతంత్ర్యము ధిక్కరించునది. రెండవది తమస్వాతంత్ర్యమును రక్షించుకొనలేనిజాతి.

పైవారు రెండవవారి అలసత్వమును పురస్కరించుకొని తమనిరంకుశత్వమును చూపి ఆమాయకులనుచేసి దొంగలవలె దోచుకొనుచున్నారు. అదినాగరికత కాజాలదు.

ప్రేమ పరస్పరవిశ్వాసము, పరస్పరసహాకారములవలన అసలునాగరికత ఏర్పడగలదు. ఈ యంత్రసంబంధములను వేరుపరచి, యీశాస్త్రవిషయములకు అతీతముగాగల నైతికసత్యము ఆధ్యాత్మికశక్తిని గుర్తించగల వివేకము ప్రజలలో రావలెను. మనము బలహీనులమైనను మానవమహోదర్యములగు శాంతి, ప్రేమ మనలో లోపించలేదు. ఎప్పటికైనను వానితోడనే దెలరేగు బలవంతుల ధిక్కరింతును. అట్లు ధిక్కరించుటలో వారిని అనుకరించుట మనకవద్దు.

అసమన ప్రాచీనధర్మములు, ఆచారములు, నాగరికతవిశేష పరిశీలింతము. ఇట్టిపరిశీలన చేయవలెననియే నేను కోరునది. దీనికేనిమ్ములను నేను ప్రార్థించుచున్నాను.

మనఋషులు తమ అనుకంపతో, తమప్రేమతో గొప్పస్వాతంత్ర్యమును, పొందిరి. అట్టి దీక్షక్రమహేతు మనకులేదు. మానవులహృదయముగ్రహించి, సానుభూతితో కలిసియుండుటను మనమింకను ఆశించవలెను. ఆ పవిత్రగుణమే మనమానవజాతినంతను పవిత్రప్రేమపాశములతో బంధించి మహోన్నత విజ్ఞానసందేశములను ప్రపంచమునకంతకు చాటుగాక!

రాజేంద్ర ప్రసాదు

బెల్గామ్, ఏప్రిలు ౧౯

వాతావరణములో మార్పుకలిగించిన మార్పులవల్ల బాబురాజేంద్రప్రసాదు ఆరోగ్యము చెడినది. వీరుఆస్తమా (ఉబ్బసము)వల్ల బాధపడుచున్నారు వెంటనే ఒకరియింటికి తీసికొని చికిత్సనందుచున్నారు.

రామకృష్ణ సంఘములు—మానవసేవ

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి ఉపన్యాసము

నంద్యాల, ఏప్రిల్ ౨౦:—

శ్రీరామకృష్ణ పరమహంసశతాబ్ది వ్యాయామమండలివారు నిన్నటిసాయంత్రము బ్రహ్మశ్రీ శ్రై. నహానందయ్యగారి అధ్యక్షతను తమ ఆశ్రమవార్షికోత్సవమును జరిపిరి.

శ్రీగాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు 'రామకృష్ణసంఘములు, మానవసేవను' గూర్చి ఒక దీర్ఘోపన్యాసమిచ్చిరి.

ప్రపంచమునగల యితరమతములకును, హిందూమతమునకునుగల భేదము దెల్పుచు, మతము లన్నియును నొకవ్యక్తితో సంబంధమున్నటుల నిరూపింపబడినవనియు, అయితే హిందూమతము అట్టులగాదు. మనమతకర్తలు, ఋషులు, అవతారములు మతమునుద్ధరింప కాలానుసారముగా జన్మించిన వ్యక్తులుగానివారు మతకర్తలుగారు. మతము సేవకొరకేర్పడినదని, సేవాస్వరూపులగు మాయితరంటి నిష్కామసేవకులుండుట ప్రశంసనీయమనిరి.

పాశ్చాత్యఖండములకువెళ్లి అచ్చట మఠములస్థాపించి వేదాంతప్రచారము నభివృద్ధిచేయుచుండుటనదిదెల్పి, మనవ దురదృష్టవశాత్తు పరదేశపాలన దాపురించుటచే మనహిందువమత ప్రచారమునకట్టి సహాయ్యమును చేయజాలకుంటిమనియు; కేవలము పూర్వపుఅశోక చక్రవర్తికీర్తి వేదాంతప్రచారకుల దేశదేశములకుపంపి మన మతసందేశముద్వారా ప్రపంచమున శాంతినెలకొల్పియుండుమనియు, ప్రస్తుతముజరుగుచున్న స్పెయినుయుద్ధము మున్నగునవి అరికట్టియుండుమనియుదెల్పి, శ్రీరామకృష్ణపరమహంస, వివేకానందస్వాముల సందేశమును పాటించి తమదినచర్యలందద్దాని ననుసరింపకోరుచు తమఉపన్యాసమును విరమించిరి.

వ్యాయామమండలి అధ్యక్షులగు రాజాపెద్దసుబ్బారాయుడుశెట్టిగారి కృతజ్ఞతాభివందనములతో సభవిరమింపబడెను.

బెంగాలులో నిర్బంధోచిత ప్రారంభ విద్య

ప్రధానమంత్రి ఏ. కె. ఫజలుల్ హక్ గారి శపథము

కలకత్తా, ఏప్రిలు ౧౫

సర్ ప్రఫుల్లచంద్రరాయిగారి అధ్యక్షతక్రింద నేడుమధ్యాహ్నము పురమందిరమునందు అఖిలవంగముస్లిం విద్యార్థుల ప్రత్యేకసభ జరిగినది. ఆసభకు పదకొండుమంది మంత్రులును మరి పెక్కుమంది ప్రముఖులునువచ్చిరి. ప్రధానమంత్రియును, విద్యాశాఖామంత్రియునగు ఏ. కె. ఫజలుల్ హక్ గారు సభలో నుపన్యసించిరి.

[౧] బెంగాలులో ప్రారంభవిద్యను ఉచితముగను నిర్బంధముగాను బోధింపవలెనని మంత్రివర్గమువారు నిశ్చయించిరి. ఇందులకు గవర్నరు అంగీకరింపకపోయినచో మేము ౧౧ మందియును కూడ వెంటనే రాజీనామా నిచ్చెదము. [౨] కాలేజీహాస్టలులో స్థానములపొందుగలను (సీటురెంట్సు) తగ్గించవలెనని [౩] పాఠశాలలకు (గ్రాంటుసహాయము) ఇచ్చు విషయమున నిపుడున్న కఠినవిబంధనలను రద్దుచేయవలెను. [౪] దొరతనమువారి సహాయమునుపొందుచున్న పాఠశాలలలో ఉపాధ్యాయులస్థితిని చక్కజరచవలెను "అనిగూడ మేము నిశ్చయించితిమి.

మేము పదకొండుగురము సంపూర్ణముగా నైకీభావమును కలిగియున్నాము. కాని విద్యార్థులందరునుగూడ మాకు తోడ్పడగోరెదరు. అని ఫజలుల్ హక్ గారు నుడివిరి

ఇండియాలోని విద్యార్థులందరునుగూడ జపాను విద్యార్థులవలెనే విశాలమగుదృక్పథము నలవరచుకొనవలెనుగాని దేశమునందు జరుగుచున్న విషయములను ఎడతొలగించుటలోనే తృప్తినొందగూడదు. అని ఆచార్యరాయి గారు నుడివిరి.

సార్వభౌముని పట్టాభిషేకము

స్మారక పతకముల ఖరీదు

క్రొత్తఢిల్లీ, ఏప్రిల్

ప్రభుత్వమువారీక్రింది ప్రకటన గావించిరి:— సార్వభౌముని పట్టాభిషేకము వచ్చేమేనెల జరుగును ప్రజలఉపయోగార్థము స్మారకపతకములను అమ్మవలెననియు నిశ్చయించిరి. పతకమునకు ఒకప్రక్క రాజు రెండవప్రక్క రాణి ప్రతిమలుండును. పతకములలో రెండురకములుండును. పెద్దరకము వెండివి ఒక్కొక్కటి రు. ౧౨౦ చిన్నరకము వెండివి ఒక్కొక్కటి రు ౨. కంచువి రు౧ ఇవికలకత్తా మింటు ఆఫీసు దొరకును. బంగారుపతకములు పెద్దరకము ఒక్కొక్కటి ౨౦ గిన్నీలు. చిన్నరకము ౧౨ గిన్నీలు

గాంధిజీ మనుమరాలి పెండ్లి

బెల్గాన్, ఏప్రిల్ ౧౯

గాంధీగారితో పహోహిందూదేశాయియుల సమక్షమున గాంధిగారి మనుమరాలగు, శ్రీమతి మనూను మనుశేఖర్ లాల్ మష్రూవాలా గారి మేనల్లుడగు సురేంద్ర గారికిని వివాహము జరిగినది. ఈసమయమునందే మహాదేవదేశాయి వెల్లకుని రాలకును, ఈశ్వరదాసునకును వేదోక్తముగ పెళ్లి జరిగినది. దాసుగారికొడుకు నడుగ కూడ జరిగినది

కొచ్చిన్ మహారాజావారి

దేవాలయప్రవేశ ప్రాతికూల్యము

కలకత్తా, ఏప్రిల్ ౨౦ — కొచ్చిన్ మహారాజావారు హరిజనులు దేవాలయములో ప్రవేశించిన అపవిత్రములగునని యు, అట్టిదేవాలయములను ఉపయోగించువారు ప్రాయశ్చిత్తమును చేసికొనక పోయినయెడల కోవెలలోనికి రాకూడదనియూ ఒక ఆజ్ఞను చేసిరి తిరువాన్కూరు మహారాజావారి ఉదారాశయమును ప్రపంచమంతయును సనాతన హిందూలోకమునూడ ప్రశంసించుచుండగా, వీరుఇట్టి ఆజ్ఞను చేయుట చాలహాస్యాస్పదము నకకస్పదు

అస్పృశ్యత యచ్చుచున్నది ఇట్టిఆజ్ఞ అవలన జాతికెట్టి అధారముకుకలుగదు ప్రజాభిప్రాయబలమువలన త్వరలోనే కొచ్చిన్ మహారాజావారి ఈఆజ్ఞ రద్దుకాకతప్పదనియే తలచుచున్నాను అని జి డి బిర్లాగారు పల్కిరి

మహారాజావారు వృద్ధులు, ఇంగ్లీషుచదువలేదు, పూర్వాచారపరాయణులు కొట్టి ఆశ్చర్యంలేదు కొంటెట్టివారికి తిరువాన్కూరు మహారాజావారికి ఇంతవ్యత్యాసం ... చెట్టిగారివంటి దివాన్‌గారున్నప్పటికీ ఇలాంటి ఆజ్ఞవచ్చిందంటే మహారాజావారి అభిప్రాయాలు ఎంతబలమైనవో తెలుస్తుంది ఇంతమాత్రంచేత యువకులూ, సంస్కర్తలూ నిరుత్సాహంపడనక్కరలేదు కాలంమారుతూఉంది త్వరలోనే కొచ్చిన్‌కూడా తిరువాన్కూరు విధానాన్నే అవలంబించగలదు అని సర్ శివస్వామి అయ్యరుగారనిరి

మహారాజావారిచర్య వారిసంస్థానము వారి కేకాక కోట్లకొలదిహిందువులకు హృదయవేదన కలిగిస్తుంది తిరువాన్కూరు మహారాజావారి ప్రయత్నంవల్లకలిగిన ఉత్సాహమంతా ఎగిరిపోతుంది ఈరెండుసంస్థానాలు ఒక్కరీతిగనే నడవవలెననిచి హిందువులు వారందరును సర్వేశ్వరుని ప్రార్థించి మహారాజావారికి ఆదరము కలుగునట్లు చేయవలయునని కోరవలెను. అని దివాన్ బహద్దురు శ్రీనివాసశాస్త్రిగారనిరి

పట్టంతానుపిళ్లై యం యల్ ఏ గారు ఇట్లనిరి

ఈదర్బార్ ఆజ్ఞవల్ల హాలతీవ్రమైన సమస్య ఉత్పన్నమైనది, ఈవిషయంలో గాంధీమహాత్మా గారున్నూ రాజాజీగారున్నూ జోక్యంకలుగజేసుకోవాలి తిరువాన్కూరు మహారాజావారి ఉదారకార్యమును సర్ ఆర్ కే షణ్ముఖంచెట్టిగారివంటి అన్నగౌరవశాఖవారు దివాన్‌గా ఉంటూఉన్న, కొచ్చిన్‌వారు ప్రతిఘటించడం చాల శోచనీయంగాఉంది ఎంతతొందరగా కొచ్చిన్‌వారు తమపొరపాటును గ్రహిస్తే అంతమంచిది

కొచ్చిన్ మహారాజుగారిపై నిషేధఆజ్ఞ

పూనా, ఏప్రిల్ ౨౨ — "కొచ్చిన్ మహారాజావారు ఇట్టిఉత్తరువు చేసినారని వినుచున్నాను మహారాజావారును వారికుటుంబమువారును ఆదేవాలయములలో పూజచేయుటపరిరేకాని, తిరువాన్కూరు మహారాజావారితోడను జోక్యముకలిగింపకొను విధానమునందును, కొచ్చిన్ మహారాజావారికన్న ఎంతయోఎక్కువ తెలియవలసియున్న పురోహితులను నిరోధించుటలోను అర్థమువిమియు కావరాదు

తిరువాన్కూరు దేవాలయములలో పూజచేసినంతమాత్రమున హిందువులు కొచ్చిన్‌దేవాలయములకు అపవిత్రులయిపోవుదురను అంటకూడదనుట మతబాహ్యతకు పరమావధి

సర్ ఆర్ కే షణ్ముఖంచెట్టిగారు ఇట్టివిధానమును వారింపజాలకుండుటెట్టులో నాకు తెలియకున్నది మహాత్మరవనాశవృష్టిని చూచినను ఈవిధానము సమర్థనీయముకాదు ఈశ్వరలోనే పునరాలోచన చేయుదురని ఆశించుచున్నాను "అని గాంధీమహాత్ముడు పల్కెను

మాకెరువాన్కూరు విశ్వాసము వమసరించుటలంపుకలిగినవారు కొచ్చిన్ దర్బారువిధానముతో వారికి సంబంధంలేదని ప్రాతిమాలకమగ్గవాని ఇష్టపోయినయెడల, వీర్యమను తిరువాన్కూరు దర్బార్‌వారి కోవెలలో అలదేవ్యలకుగాని, దానాలకుగాని, ధర్మాలకుగాని మరేవిస్తమైన హక్కులకుగాని అధికారాలకిగాని అర్హులుగా ఉండజాలరని అంగరుగ్రహించవలెను అని తిరువాన్కూరు మహారాజావారు ఉత్తరువు చేయుచున్నారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ ౨౨ — కొచ్చిన్ మహారాజావారిని, హిందూమహాసభ ప్రధానకార్యస్థానమువారు తంతివార్త నంపి పునరాలోచన చేయవలెననికోరిరి

మహారాజావారును వారిరాజకుటుంబమువారలు దేవాలయములో పూజచేయుటమాననవలెనని చేసుకొనిననిశ్చయముపరిని హిందూప్రపంచమంతయు వ్యాకులమునందుచున్నది— ఇట్టినిశ్చయమువలన హిందూసంఘసంస్కరణమునిరోధము కలుగుటయేకాక, కొచ్చిన్, తిరువాన్కూరు రాజకుటుంబములకు అక్కరలేనివివాదములను కలిగించవచ్చును— కావున మహారాజావారు తమవిధానమును పునర్విమర్శన చేయవలెను—

కొచ్చి, ఏప్రిలు ౨౧ — కొచ్చి రెసిడెంటు సి-వి- స్కాయను ఐ-సి-ఎస్-గారు నిన్నను సాయంత్రం కొచ్చిను మహారాజగారితో సంభాషించిరి— సంభాషణ ఒకగంటసేపు జరిగినది—

"ఈదేవాలయములకు ఒకట్రస్టీయున్నాడు అనేక సంవత్సరములనుండి జరుగుచున్న సంప్రదాయమును రక్షపరచుట, ట్రస్టీకి అధికారములేదు సంప్రదాయమునకు వ్యతిరేకముగాకని చేయవలెనని కోనుకొనినను అటుల చేయుటకునాకు అధికారములేదు— వైదికమహాజనుల అభిప్రాయమును నేను ఆదరించినచో చాల ఉపద్రవములు కలుగును, తిరువాన్కూరు మహారాజగారియందు నాకచాలగౌరవము. ప్రేమయునుకూడకలదు— మహారాజాగారు ఎల్లప్పుడునన్ను అత్యధికముగా గౌరవించుచుందురు— నన్ను పితృతుల్యునిగా భావించుచుందురు— మారెండుకుటుంబములమనుగల ద్వంద్వమగుస్నేహభావమునకు లేశమైనవలోపము కలుగుట నాకెంతమాత్రము యిష్టములేదు— హరిజనులను దేవాలయములలోనికి రానిచ్చువిషయమునందు మావిధమ మాకిద్దరికిని ప్రబలతమమగు నభిప్రాయభేద మేర్పడినందులకు నేనుమిక్కిలి చింతిల్లుచున్నాను— ఈవిషయమున నభిప్రాయభేదమున్నను తక్కిన అన్నివిషయములలోను నేనును నాకుటుంబమువారును తనకు దగలెనే తిరువాన్కూరు రాజకుటుంబమువారితో అత్యధికముగ స్నేహభావముచే కలిగియుండగోరుచున్నాము— వీరు మహారాజాగారికిని, వారికుటుంబమువారికిని స్పష్టముగా తెలుపగోరదను" అని కొచ్చిమహారాజాగారు రెసిడెంటుతో చెప్పిరి—

తిరువాన్కూరు దేవాలయములలో అర్చనలను చేసిన తంత్రీలు యుక్తిగాయమూడలోను న్నగాడలు మాణిక్యం దేవాలయములో అర్చనచేసినయెడల ఆదేవాలయము అపవిత్రమగునని కొచ్చిమహారాజాగారు ప్రకటించిరి— గానవారు యీదేవాలయములోనికి రాగూడదని కొచ్చిదేవాలయాధికారులు ఉత్తరువుచేయగోరదను"అని రెసిడెంటు ప్రకటించెను—

(ప్రతులన్నియూ ఖర్చైపోవుటచే అలసించి "హిందువుల పండుగలు" అను గ్రంథము దొరకలేదని నిరాశచెందుచున్నారు)

వింతలు విశేషములు

బాలుడుకోతిగా మారుచుండుట

దక్షిణాఫ్రికాఖండములో ఒకమనుష్యబాలుడు క్రమముగా కోతిగామారుచున్నట్లు దక్షిణాఫ్రికాలో గ్రాహంస్ టౌను అను పట్టణము యొక్క ఆరోగ్యాధికారి తెలుపుచున్నాడు. మొదట ఈ దక్షిణాఫ్రికా దేశీయుడగు బాలుడు నాలుగేండ్లవరకు సాధారణముగ అందరమనుష్యబాలురవలెనే యుండెను. కొనితర్వాత నడచుట మరిచిపోయెను. చేతులనుకూడ ఉపయోగించుటయు, తర్వాత నెమ్మదిగా ఈతనిముఖవిలాసము కోతిలక్షణముల క్రిందికి మారుటయు జరిగెను. ఇపుడు ఆబాలుడు మనుష్యునివలెమాట్లాడక కోతివలె సంజ్ఞలను చేయుచున్నాడు. ఈమార్పు ఎట్లుజరిగెనో తెలియుటలేదు. కాని ఆఆరోగ్యాధికారి ఆబాలునితల్లి గర్భవతిగానున్నపుడు ఎక్కువకాలము గొలుసుకట్టిన ఒక కోతినిచూచుచు కాలముగడిపి యుండెనను చున్నాడు

పిల్లవానికడుపులో చీలలు, బొంగరము, గుండుసూదులు

లాస్ ఏంజెల్స్ అనునగరములో జేమ్సుగోచెట్జ్ అను 2 ఏండ్లబాలుడు ఒకగుండుసూదిని మ్రింగగా ఆపరేషనుచేసి దానిని తీయవలసివచ్చెను. అది గొంతులో నుండెను. అతనికడుపులో మూడు చిన్నచీలలు, రెండు పెద్దచీలలు, ఒక మేకు, ఒక ఆటవస్తువు, బిగిలీ, ఇంకొక గుండుసూది యుండెనవి.

మా చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

సూ: — చందానంబరు తమకుపంపుపత్రిక పైన వుండును.

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧-౦-౦
ఇతరులకు	"	"	౨-౦-౦

బిడ్డల
లివరు అండ్ స్ప్లీన్ వ్యాధులకు

లివర్ క్యూర్

వాడుడు. ఇది అమోఘమైన చికిత్స.

డాక్టరు జమ్మి వెంకటరమణయ్య,
లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,
మైలాపురము, మద్రాసు.

ఏజంట్లు:
డి. జె. పరెక్ & కో,
సికందరాబాదు.

ఆయుర్వేద శ్రమ ఫార్మసీ, లిమిటెడ్
అహమదునగరు
సలహా వైద్యులు:— వైద్య పండిత గంగాధర శాస్త్రి గోరే

రక్తదోషాంతకము

[రిజిష్టర్డు]

సీసా ౧ కి ౧ రూపాయి యిక్కారు ... తపాలాఖర్చు ప్రత్యేకము

ఔషధము రక్తమును శుద్ధిచేయుటకు అద్వితీయము. ప్రత్యర్థులు ... అగును. మూత్రము ... జీర్ణశక్తి కలిగించును. శరీరము ... ఆరోగ్యముగ నుంచును. ఈ ఔషధము ... దురదలు, ... గజకర్ణ, తామర, ... చెడిపోవుట, ... అన్ని విధములైన ... రోగములకు అమృతము ... ఒక సీసాను వాడిన మీ రోగము ... కొనగలరు.

ఆయుర్వేదపు అన్ని విధములైన శ్రేష్ఠతరములైన ఔషధములు దొరుకును.

నిజాం రాష్ట్రమునకు ప్రతిచోట ఏజంట్లు కావలెను

... శాఖ	... శాఖ
ఆయుర్వేద ...	...
...	...
...	...
...	... హైదరాబాదు — దక్కన్

మీ భవన నిర్మాణములో

సౌకర్యము, శీఘ్రము, గట్టితనము, కొద్దివ్యయము

కావలయునా?

అయితే ఈరోజునుండే ఒలకపువారిసున్నము మాత్రమే ఉపయోగించుము.

హైదరాబాదు మార్బుల్ వర్కుస్

కోచ ఫసీంబ ... పిసాలె అబ్దుల్లా హైదరాబాదు-దక్కన్.

Saba & Co

ZANDU
Pharmacuetical
Works Ltd., P. O. Box 5513, Bombay

జాండూవారి సుప్రసిద్ధ ఆయుర్వేదౌషధములకై

అఖిలభారత ఆయుర్వేద ప్రదర్శనములలో సువర్ణపతకములు బహుమానా నిపబడినవి. అన్నిరకముల ఔషధములు. గొప్పగా యంత్రములచేత సిద్ధపరుప బడుచున్న ఈ ఔషధములు భారత దేశమంతటను బహుళముగా వాడబడు చున్నవి.

ద్రాక్షాసవము

... బలమిచ్చు రుచిగలపానీయము. శ్వాసకోశములకు బలమిచ్చి దగ్గు, ఆయాసము, ... నయముచేయును. త్రాగు ... యొక్క అలవాటును తొలగించును.

౧౪ ఔను బిజి. రు ౨—౮—౦
౧ ఔను వి. పి. రు ౧—౯—౦
౪ ఔను వి.పి. రు ౦—౧౪—౦

మలేరియా మిక్శ్చర్

చలిచిడుపు జ్వరములకు గొప్ప నివారిణి. ... జ్వరబిళ్లలను పోగొట్టును. (ప్రతిఫలములను ... గ్యారంటీ నిచ్చును.)

౧ బుడ్డి వి. పి. ౦—౧౩—౦
వి. పి. ఛార్జీలు ప్రత్యేకము

కేసరీజీవన్

దుర్బలుల పాలిటి కల్పవృక్షము ను వీర్యవృద్ధి ... బలమును, ఉత్సాహమును కలుగజేయును. ... వ్యాధులకు ... నివారిణి.

౧ ఔను వి. పి. రు. ... వి. పి. రు. ...
... వి. పి. రు. ౧—౯—౦

... డి. జె. పారెఖ్ అండుకో
... సికింద్రాబాదు (దక్కన్)

... డి. జె. పారెఖ్ అండుకో.
... హైదరాబాదు — దక్కన్

మీరు ... లనే ఎందుకు కోరవలెను?

అభిప్రాయము ఆనుకూలము.
నవీనమైన పాలసిపద్ధతులు.
సౌలభ్యకరమైన పాలసీలు.
తక్కువ ప్రీమియము
పద్ధమైన వ్యవస్థ.

మైసూరు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

(... - బెంగళూరు)

మిస్టరు వి. జనార్దనరావు
ము. ఖ ... (నైజాంరాష్ట్ర) వ్యవస్థాపకుడు
ముసాహిబ్ ... హైదరాబాదు

కే. ... ...

ఉదారమైన పద్ధతులమీద ఏజంట్లు కావలయును.

The best medium
for
reaching 7 million
Andhras
of the State
Advertise in Golconda
Patrika

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA
HYDERABAD-DECCAN
The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper
of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాంరాష్ట్రపు ఏనిమిది
జిల్లాలలోని ఆంధ్రులలో
మీ వర్తకవృద్ధికి
సాధనము? గోలకొండ
పత్రికలో ప్రకటనము

Vol. 11. | Monday 26—4—1937 | No. 94

మైసూరు రాజ్య పరిచయము

దీని మొత్తం వైశాల్యము ౨౯,౪౭౫ చదరపు మైళ్ళు. దీనియందలి జనసంఖ్య ౬,౫౫౭,౩౦౨. ఇదివిస్తారములో ఐదవస్థానమందున్నను, జనసంఖ్యలో మాత్రము భారతదేశములోని సంస్థానరాజ్యములన్నిటిలో దీనిది రెండవస్థానము

మైసూరురాజ్యమందలి యెక్కువప్రదేశము పర్వతములతో నిండియున్నది. దీనియెత్తు సముద్రమట్టముకంటె ౨ వేలనుండి ౩ వేలఅడుగులవరకున్నది ఈకారణమువల్ల నిచ్చటిఉష్ణము అధికముగనుండదు— వేసవికాలములో వందలకొలదియాత్రికులు మద్రాసు మొదలైన యితరపట్టణములందు భరింపరాని వేడినుండి తప్పించుకొనుటకై యిచ్చటకువచ్చినివసించుచుందురు.

మైసూరురాజ్యమందలి భూమివల్ల తగినఫలితములభించుచున్నది— చెరకు, గోధుమలు, మడువా (ఒకవిధమైన ధాన్యము) శెనగలు, ప్రత్తి, మొదలైనవి యిచ్చటిప్రధానవుత్పత్తులు. మరియు అరటికొబ్బరి, మొదలైనమధుర ఫలములు గూడ లభించును.

భాష

మైసూరురాజ్యములోని ప్రధానభాష కన్నడము. ఈకన్నడభాషను మాట్లాడువారిసంఖ్య ౪౫,౭౫,౦౧౦ తెలుగు మాట్లాడువారి సంఖ్యగూడా నిచ్చటతగినంతయున్నది. ఇచ్చటిమహమ్మదీయులు దక్షిణహిందుస్థానీ మాట్లాడుదురు వీరిసంఖ్య ౪ లక్షలుండును.

చరిత్ర

మైసూరురాజ్యము దక్షిణభారతదేశమందలి పురాతనరాజ్యము. క్రీ.శ. ౧౭౬౧ సం॥ లో "హైదర్ అలీ" దీనినాక్రమించుకొనెను అప్పటినుండి క్రీ.శ. ౧౭౯౯ వరకునిది "హైదర్ అలీ" అతనిపుత్రులు "టిప్పు" నోడించి దానినాక్రమించుకొని తిరిగిపురాతన రాజవంశమునకొకని సింహాసనమునెక్కించిరి.

నేటి మహారాజు

నేటిమైసూరుమహారాజగు శ్రీకృష్ణరాజేంద్ర ఒడయారు మహారాజావారు ఉదారహృదయముగల ప్రజావత్సలులు. సంస్థాన రాజ్యములన్నిటిలో మైసూరు "ఆదర్శరాజ్యము" అని పేరుపొందిన విధముగనే, ఆరాజ్యమునకేలికయగు ...ష్ణరాజేంద్ర ఒడయారు బహద్దూరు వారు, గూడా రాజులలో సర్వశ్రేష్ఠ ...మూర్తి యనిపేరుపొందిరి. వీరువి...ంసులు. స్వదేశభక్తులు ప్రజాప్రేమి...కులు, చాల శిల్పకళాభిమానులు గూడా ...రు రాజసభలలో సంగీతము, చిత్రము మొదలైనవాటి కళాకారులకు, వి...సు సదాసన్మానములు జరుగుచుండును ...మునకు సుప్రసిద్ధ మహమ్మదీయులు సర్ మీర్జాయిస్మాయిల్ గారు దివానులుగానున్నారు.

శాసన నిర్మాణ కార్యములు

మైసూరురాజ్యము, శాసనసంబంధచట్ట విషయములో మాత్రము భారతదేశమందలి సంస్థానరాజ్యములన్నిటిలో చాలముందున్నది ఇచ్చటిశాసనప్రణాళిక Constitutional Monarchy పద్ధతిగనున్నది. రాజేరాజ్యముయొక్క సర్వప్రధానాధికారియని తెలుపబడుచున్నదిగాని రాజ్యకార్యమంతయు ప్రజలద్వారాయడుచున్నది. రాజ్యకార్య ఏర్పాట్ల నమూడువిధములుగ విభజించిరి. [౧] నియమ విభాగము [౨] శాసనవిభాగము [౩] నిర్ణయ విభాగము.

(౧) నియమ విభాగము:—చేయుపనులను సూచించుట, అన్యాయక్ర్యాదుల విచారించుట, మొదలైనవాటికొరకు భారతప్రభుత్వ విధముగనే రెండుసభలున్నవి— మొదటిసభలో ప్రజలద్వారా యెన్నుకొనబడిన ౨౫౦ సభ్యులుందురు. మరియు రెండవదానిలో ౨౦ మంది సహాయసభ్యులు, ౩౦ మంది సహాయసభ్యులుకానివారు మొత్తం ౫౦ మంది సభ్యులుందురు.

(౨) శాసనవిభాగము:— సభయందలి సభ్యులందరికంటె పెద్దవుద్యోగి ప్రధానమంత్రి అతనికిసహాయము చేయుటకొక చిన్న కౌన్సిలున్నది. దానిలో దివానుగాక మరిద్దరు సభ్యులున్నారు. వీరివిచారణయంతయు మహారాజాగారిసలహాలతో కూడియున్నది— శాసనముయొక్క సమస్తకార్యములు ౪౦ కార్యవిభాగములుగా మంత్రికి జెప్పబడినవి—

(౩) నిర్ణయ విభాగము.—ఈవిభాగమునకు తియొక్క సంపూర్ణకార్యమంతయు మైసూరు హైకోర్టు అధీనమందున్నది— దీనియందు ప్రధానజడ్జిగాక మరిద్దరు జడ్జీలుగూడానున్నారు. హైకోర్టుఅధీనములో ౭౨ సేవావిభాగములను, ౩౭౭ వాన్ కచ్చేరీలునువున్నవి— వీటినన్నిటిని హైకోర్టు పరీక్షించుచుండును—

విద్య

రాజ్యములో విద్యాప్రచారమునకుగూడా తగినయేర్పాట్లుచేసినది— ఈరాజ్యములో ౧౫ కాలేజీలాధీనమందున్న యొకవిశ్వవిద్యాలయమున్నది— వాటిలోసుమారు ౩౦౦౦ మంది విద్యార్థులు విద్యనభ్యసించుచున్నారు— సెకండరీ, మిడిల్, స్కూళ్ళలోతగిన యేర్పాట్లొనర్చుటకు, వేరొకవిద్యాసంఘముగూడ స్థాపించబడినది— రాజ్యములో ప్రైమరీపాఠశాలలుదప్పయింకను ౩౬౭ విద్యాసంస్థలున్నవి— వాటిలోసుమారు ౫౦౦౦౦ మంది విద్యార్థులు విద్య నభ్యసించుచున్నారు—

స్త్రీలకు విద్యగరపుటకు యిచ్చటచాలామంచి విద్యాశాఖగలదు— రాజ్యములో కేవలము స్త్రీశిక్షకొరకు సుమారు స్కూళ్ళు, కాలేజీలు పాఠశాలలు, మొత్తం ౭౦౦ వున్నవి— వాటిలో సుమారు ౪౦౦౦౦ మంది విద్యార్థినులు విద్యాశిక్షణ పొందుచున్నారు— మరియు, రాజ్యములో మెడికలు కాలేజీలు, ఇంజనీరింగు కాలేజీలు, వుపాధ్యాయకాలేజీలు, ఇంజనీరింగు కాలేజీలు, [ట్రైనింగుకాలేజీలు] గూడాగలవు— విద్యకొరకు ప్రభుత్వమువారు ప్రతిసంవత్సరము ౬౫౦౦౦౦౦ రూప్యములను వ్యయపరచుచున్నారు—

బెంగుళూరులో విజ్ఞానశాల (Indian Insitute of science) అనునొక గొప్పసంస్థగలదు. యావద్భారత దేశమందంతటనుండి విద్యార్థులువచ్చి దానియందు విద్యనభ్యసించుచున్నారు ఈసంస్థ జగద్విఖ్యాతదానవీర, స్వర్గీయ "శ్రీజంషెడ్జీటాటా" దానమువల్లను, మైసూరు ప్రభుత్వమువారి సహాయమువల్లను క్రీ శ ౧౯౧౧ సం॥లో స్థాపించబడినది.

వ్యవసాయాది పరిశ్రమలు:—

వాణిజ్య, వ్యవసాయాది పరిశ్రమలలోగూడ మైసూరురాజ్యము తగినఫలితముగూడా చూపించుచున్నది ఈరాజ్యములోనికోలారు, కందలిబంగారు గనులుజగ ప్రసిద్ధిగాంచినవి, ఇచ్చటిగనులనుండి ప్రతిసంవత్సరము సుమారు ౭ లేక ౭ ౧/౪ లక్షలతులముల మేలిమిబంగారమును, సుమారు ౭వేల తులముల వెండిన్ని తీయబడుచున్నది. ౧౮౭౭ సం॥ నుండిఇచ్చట బంగారము తీయప్రారంభించిరి. అప్పటినుండి ౧౯౩౨ సంవత్సరాంతమువరకు యిచ్చటి చేతులమీదుగా ౧౩,౧౪౯ ౧/౨ మణుగుల బంగారము తీయబడినది. దానివలన మైసూరు ప్రభుత్వమునకు ౩౫,౭౭,౫౦,౩౪౬ రూపాయలలాభమువచ్చినవి. ఇచ్చటిగనులలో ౧౯,౦౦౦ కంటె యెక్కువమంది మనుష్యులు పనిచేయుచున్నారు. బంగారు, వెండిగనులేగాకుండ భద్రావతివద్ద ప్రతిసంవత్సరము సుమారు ౧౬,౦౦౧ టన్నులవరకు ఇనుముగనులుగూడాగలవు.

నీటిపారుదల

నీటిపారుదలకొరకై రాజ్యము ఖర్చుపెట్టుచున్నంతధనము, యేయితర సంస్థానరాజ్యములలోగూడ ఖర్చుపెట్టుటలేదనియే చెప్పవచ్చును. రాజ్యములో నీటిపారుదలకొరకు చిన్నవి, పెద్దవికలసి మొత్తం ౨౫,౪౭౨ చెరువులున్నవి, ఇవియేగాకుండ మైసూరునగరమునకు కొన్నిమైళ్లదూరములో ప్రభుత్వమువారు ౨౧౯ కోట్లధనము ఖర్చుపరచి కావేరినదిమీద నొక ఆనకట్టనునిర్మించిరి. అప్పటు "శ్రీకృష్ణరాజసాగరు" [Sree Krishna Raja sagar] అను ప్రసిద్ధసరస్సులో కావేరిజలము పడుచుండును. దీనివలన నీటిపారుదల బాగుగాజరుగుచున్నది. ఈకాలువలవలన రాజ్యమందలి ౧ ౧/౪ లక్షలయెకరములభూమి తడుపబడుచున్నది

కావేరినదివలన మైసూరురాజ్యమునకు జేరిన లాభమింతంతగాదు. ఈనది శ్రీకృష్ణరాజసాగరునుండి ప్రారంభమై, శివసముద్రమువద్ద రెండుపాయలుగాచీలి ౨ వేలఅడుగులయెత్తుగల పర్వతముపైనుండ క్రిందకుపడుచున్నది. ఇచ్చట దీనిప్రకృతి శోభాసౌందర్య మత్యంతరమణీయమైనది. ఇచ్చట ప్రభుత్వమువారు కావేరినుండి పడుచున్నధారయొక్క యాధారముతో విద్యుచ్ఛక్తినిదీయుటకు ౪౬ వేలగుఱ్ఱము లశ్వబలముగల యంత్రమునుంచినారు. దీనివల్ల మైసూరురాజ్యమునకు విద్యుచ్ఛక్తిచాల చవుకగ లభించుచున్నది.మరియు పెద్దపెద్దనగరములందేగాక, చిన్నచిన్న గ్రామములలోగూడ విద్యుద్దీపముల నుపయోగించుచున్నారు. కోలారు, భద్రావతియందలి బంగారు, వెండి, ఇనుము మొదలైనగనులలోని పనియంతయు విద్యుచ్ఛక్తిసహాయముతోనే జరుగుచున్నది. విద్యుచ్ఛక్తివలన మైసూరు ప్రభుత్వమునకు ప్రతియేటా ౪౦ లక్షలకంటె యెక్కువఆదాయము వచ్చుచున్నది

మైసూరు ప్రభుత్వమునకు ౨౩౧ మైళ్లపొడవుగల సొంతరైల్వేలైనుగలదు. దీనికార్యమంతయు, మద్రాసుసదరన్ మరాఠారైల్వేకంపెనీద్వారా జరుగుచున్నది— రైల్వేలమీద ప్రభుత్వమునకు సుమారు ఆరుకోట్లఖర్చైనవి—

మైసూరు అరణ్యములలో లెక్కలేనన్ని మంచిగంధపుచెట్లుగలవు— ఈవృక్షములే రాజ్యసంపత్తియని అందురు— దీనినుండినూనె తీయుటవలన ప్రభుత్వమునకు ప్రతిసంవత్సరము పదిలక్షలరూపాయలు లభించుచున్నవి—

ఈపెద్దపెద్ద పరిశ్రమలేగాకుండ రాజ్యముతరపునుండి చిన్నచిన్న పారిశ్రామికకార్యములెన్నో జరుగుచున్నవి— లక్షలకొలది రూప్యములు పెట్టుబడిపెట్టినవియు వేలకొలదికూలీలజీవితమును గడుపుచున్నవియు, నగుసబ్బుఫర్నిచరు, నేత మొదలైన పారిశ్రామిక కార్ఖానములు ప్రభుత్వమువారిద్వారా నడుపబడుచున్నవి— మైసూరులో పట్టుపరిశ్రమకుగూడ గొప్పస్థానమున్నది— మరియు రాజ్యపోషణలో "బదన్ వాల్"లో మిక్కిలిశ్రేష్ఠమైన ఖాదీతయారగుచున్నది

దర్శనీయస్థానములు

మైసూరురాజ్యములో దర్శనయోగ్యములైన పెక్కుస్థానములుగలవు.

మైసూరునగరమునకు కొద్దిదూరమందు శ్రీరంగపట్టణముయొక్క ప్రాచీన దుర్గమును, "హైదర్" మరియు "టిప్పు" యొక్క వీరత్వమును చాటుస్మారక చిహ్నములుగలవు— యిచ్చట దుర్గమేగాకుండ "దరియాదౌలత్" "—ల్ బాగ్" "టిప్పుసమాధి" మొదలైన ప్రదేశములు చూడదగినవి—

మైసూరునగర సామీప్యమునందే "చాముండీపర్వతమును" "శ్రీకృష్ణరాజసాగర్" అను కావేరినదికి అడ్డుకట్టి నిర్మింపబడిన విఖ్యాతసరస్సునుగలవు— రాజ్యములో అనేకపురాతన మందిరములుగూడాగలవు. "బేలూరు" హళేబీడ్ మందిరములుప్రాచీనశిల్పకళను తెలియజేయుటలో గొప్పప్రసిద్ధిగాంచినవి, "శృంగేరి"లో ఆదిశంకరుని పురాతనమఠముగలదు. "శ్రవణబేల్ గోలా" జైనమతస్థులయొక్కకడు ప్రసిద్ధిగాంచిన పురాతన కేంద్రస్థానము— ఇచ్చట క్రీ॥శ॥ ౯౮౩ సం॥లో నిర్మింపబడిన ౫౭ అడుగులయెత్తుగల విశాలశిలాప్రతిమ యొకటి గలదు—

నందీపర్వతము:—ఇది ఆరోగ్యమున కత్యుత్తమస్థానమని ప్రసిద్ధికెక్కినది— ప్రతిసంవత్సరము వందలకొలది యాత్రికులిచ్చటికరుదెంచి ఆరోగ్యమును పొందుచుందురు—

శివసముద్రము:—దీనిలో కావేరినదిసుమారు మూడువేలఅడుగుల యెత్తునుండిపడుచున్నది— ఇచ్చటిసర్వత, అరణ్యదృశ్యము అత్యంతాకర్షణీయమువైనవి.

గరసప్పా:—ఈస్థానము మైసూరునందేగాక యావత్తు ప్రపంచమందలి దర్శనీయస్థానములలో నిదియొకటి ఇచ్చట సరస్వతీనది ౯౬౦ అడుగులపొడవుగల "లోయ" నుండి క్రిందకుపడుచున్నది.

వాస్తవముగనిది భారతదేశమందలి సమస్తసంస్థానరాజ్యములయొక్క శిరోభూషణమని చెప్పవచ్చును— ఇందువలననే పూజ్యనీయులైన గాంధిమహాత్ముడు, దీనిని ప్రశంసించుచు, రామరాజ్యముతో సరిపోల్చినాడు—

—హిందీనుండి అనువాదము

(శిల్పోగతి)

…ed and Published by G, Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy